# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | సోమవారం | 25-08-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:156 | పేజీలు: 4 | వెల: రూ.1/-





## అమ్మను నాన్నే చంపేశాడు..

కళ్ల ముందే కన్నతల్లిని నాన్న, నానమ్మ కలిసి నిప్పంటించి చంపేస్తుంటే ఆ చిన్నారి గుండె ఎంతలా తల్లడిల్లిపోయిందో! కన్నీళ్లు పెట్టుకుంటూ ఆ బాలుడు చెప్పిన మాటలు అందరినీ కదిలిస్తున్నాయి. అదనపు కట్నం కోసం ఓ వివాహితను ఆమె భర్త, అత్తింటివారు అతి కిరాతకంగా సజీవ దహనం చేసిన ఘటన గ్రేటర్ నోయిడాలో తీవ్ర కలకలం రేపింది.

## గద్దర్, జైపాల్ రెడ్డిల మాదిరిగానే సురవరంకు సముచిత
# గౌరవం ఇస్తాం

**సురవరం సుధాకర్ రెడ్డి పేరు చిరస్థాయిగా నిలిచేలా కేబినెట్ లో నిర్ణయం తీసుకుంటాం**

**సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు పరామర్శ**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



- సీపీఐ సీనియర్ నేత సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకాయానికి సీఎం రేవంత్ నివాళి
- సిద్ధాంతాలకు కట్టుబడిన గొప్ప నేత సురవరం అని కొనియాడిన ముఖ్యమంత్రి
- మగ్దూం భవన్‌లో సీపీఐ జాతీయ నేతలతో సీఎం భేటీ, సేవలు స్మరణ

హైదరాబాద్,ఆగస్టు24,(నిజం చెపుతాం) సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకాయానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా నివాళు లర్పించారు. సిద్ధాంతం కోసం జీవితాంతం పనిచేసిన ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోయేలా మంత్రివర్గంలో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని ఈ సందర్భంగా సీఎం ప్రకటించారు. నిరుపేదలు, బహుజనుల పక్షాన నిలిచిన గొప్ప నేతను కోల్పోయామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూం భవన్‌లో ఉంచిన సురవరం సుధాకర్ రెడ్డి పార్థివదేహాన్ని ముఖ్యమంత్రి సందర్శించి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న సీపీఐ జాతీయ నాయకులు డి. రాజా, కె. నారాయణ, కూనంనేని సాంబశివరావు, అజీజ్ పాషాతో మాట్లాడి సురవరం గారితో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.

## పంజాబ్ లో పేలిన
# గ్యాస్ ట్యాంకర్

- ట్రక్కును ఢీ కొట్టడంతో పేలుడు.. ఏడుగురు దుర్మరణం
- భారీగా ఎగిసిపడ్డ మంటలు
- ఘటనా స్థలంలోనే ఇద్దరు, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఐదుగురు మృతి



ఆగస్టు24,(నిజం చెప్తుతాం)

పంజాబ్ లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. శుక్రవారం రాత్రి ఓ ఎల్పీజీ గ్యాస్ ట్యాంకర్, ట్రక్కు ఢీ కొన్నాయి. దీంతో గ్యాస్ ట్యాంకర్ పేలిపోయింది. భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. ఈ ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే చనిపోయారు. ఆదివారానికి మృతుల సంఖ్య ఏడుకు చేరింది. గాయాలపాలైన మరో పదిహేను మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. హెూషియార్‌పూర్ జిల్లాలోని మండియాలాలో ఈ ఘోర ప్రమాదం జరిగింది.

## హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్
# కుప్పకూలింది

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**




- హైడ్రా అరాచకాలతో హైదరాబాద్ వృద్ధి అతలాకుతలం
- బీఆర్ఎస్ పదేళ్ల పాలన వర్సెస్ కాంగ్రెస్ 20 నెలల పాలన
- ప్రజల కోసం కాదు, స్వార్థం కోసమే

హైదరాబాద్: పార్టీ మారిన ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామా చేసి.. దమ్ముంటే ఉప ఎన్నికల్లో పోటీ చేసి తిరిగి గెలవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి తన 20 నెలల పాలనలో తెలంగాణ ప్రజలకు చేసిన మంచిని చూపించి, ఉప ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ఓటమి భయం పట్టుకుందని ఆయన వ్యాఖ్యానించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. నాయకులు మోసం చేసినా, కార్యకర్తలు మాత్రం గులాబీ జెండాను గుండెల్లో పెట్టుకున్నారని కేటీఆర్ ప్రశంసించారు. కాంగ్రెస్ నాయకుల బ్లాక్‌మెయిల్ దందాల కోసమే హైడ్రా పనిచేస్తుందని ఆరోపించారు. హైడ్రా అరాచకాలతోనే హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పూర్తిగా కుప్పకూలిందని విమర్శించారు.

## కృష్ణానదికి కొనసాగుతున్న
# వరద

- శ్రీశైలం ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 4,71,386 క్యూసెక్కులు
- ఔట్ ఫ్లో 5,05,150 క్యూసెక్కులు
- 881.50 అడుగులకు చేరిన నీటిమట్టం



ఆగస్టు24,(నిజం చెప్తుతాం)

శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం స్థిరంగా కొనసాగుతోంది. ఎగువ నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో అధికారులు నీటి విడుదలను కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులోకి 4,71,386 క్యూసెక్కుల మేర ఇన్‌ఫ్లో ఉండగా, 5,05,150 క్యూసెక్కులుగా ఔట్‌ఫ్లో నమోదైంది.

## కేసీఆర్‌కు
# మళ్లీ అస్వస్థత..



హైదరాబాద్,ఆగస్టు24,(నిజం చెపుతాం) బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) శనివారం అస్వస్థతకు గురయ్యారు.

- షుగర్, సోడియం స్థాయుల్లో హెచ్చుతగ్గులు
- పర్యవేక్షిస్తున్న ప్రత్యేక వైద్యులు
- హైదరాబాద్ నుంచి వచ్చిన ప్రత్యేక వైద్య బృందంతో చికిత్స

ప్రస్తుతం ఎర్రవల్లిలోని తన ఫాంహౌస్‌లో విశ్రాంతి తీసుకుంటున్న ఆయనకు ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో హైదరాబాద్ నుంచి ప్రత్యేక వైద్యుల బృందం వెంటనే అక్కడికి చేరుకుంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం కేసీఆర్ రక్తంలో చక్కెర (షుగర్), సోడియం స్థాయుల్లో హెచ్చుతగ్గులు ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. ఈ నేపథ్యంలో వైద్య బృందం ఆయనకు అవసరమైన పరీక్షలు నిర్వహించి, చికిత్స అందిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆయన వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని పార్టీ వర్గాలు తెలిపాయి. తండ్రి అనారోగ్య వార్త తెలియగానే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తన కుమారుడు హిమాన్షుతో కలిసి స్వయంగా కారు నడుపుకుంటూ ఫాంహౌస్‌కు చేరుకున్నారు. ఆయనతో పాటు మాజీ మంత్రులు హరీశ్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి కూడా ఎర్రవల్లికి వచ్చి కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం వైద్యుల బృందం ఫాంహౌస్‌లోనే ఉండి కేసీఆర్ ఆరోగ్యాన్ని నిరంతరం గమనిస్తోంది.

## ఢిల్లీలో ఆలిండియా
# స్పీకర్స్ కాన్ఫరెన్స్

- ఢిల్లీ అసెంబ్లీ భవనంలో సదస్సును ప్రారంభించనున్న మంత్రి అమిత్ షా
- ముగింపు కార్యక్రమానికి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా



న్యూఢిల్లీ,ఆగస్టు24,(నిజం చెపుతాం) దేశ రాజధాని ఢిల్లీలో ఆలిండియా స్పీకర్ల కాన్ఫరెన్స్ జరగనుంది. ఇవాళ అక్కడి అసెంబ్లీ భవనంలో సదస్సును కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ప్రారంభించనున్నారు. ముగింపు కార్యక్రమానికి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా హాజరుకానున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల శాసనసభల స్పీకర్లు శనివారం రాత్రే ఢిల్లీకి చేరుకున్నారు. ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు వెళ్లారు.

## బంగాళాఖాతంలో మరో
# అల్పపీడనం

- బంగాళాఖాతంలో ఏర్పడనున్న మరో అల్పపీడనం
- 26వ తేదీ నుంచి ఉత్తర కోస్తా జిల్లాల్లో వర్షాలు
- శ్రీకాకుళం, విశాఖ సహా పలు జిల్లాలపై ప్రభావం
- ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న ఎండ, ఉక్కపోత



తీవ్రమైన ఎండ, ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న ఏపీ ప్రజలకు వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పింది. బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్పపీడన ప్రభావంతో ఉత్తర కోస్తాలో వానలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. రేపు ఉత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరాలకు సమీపంలో వాయవ్య బంగాళాఖాతంలో కొత్త అల్పపీడనం ఏర్పడనుందని అధికారులు తెలిపారు.




## ఐఏడీడబ్ల్యూఎస్ తొలి ప్రయోగ పరీక్ష
# విజయవంతం

- భారత రక్షణ రంగంలో మరో కీలక మైలురాయి
- ఒడిశా తీరంలో పరీక్షను నిర్వహించిన డీఆర్‌డీవో

02

## భారత్‌లో పర్యటించనున్న జెలెన్‌స్కీ

- కీవ్ పర్యటనలో జెలెన్‌స్కీని భారత్ కు ఆహ్వానించిన మోదీ
- ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపర్చుకోవడమే లక్ష్యంగా టూర్
- ఈ ఏడాది చివరిలో రష్యా ప్రెసిడెంట్ పుతిన్ కూడా భారత్ కు రాక





## గగన్ యాన్ మిషన్ లో కీలక
# ముందడుగు

**ఇస్రో ఎయిర్ డ్రాప్ టెస్టు విజయవంతం**

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్ మిషన్ దిశగా మరో కీలక మైలురాయిని అధిగమించింది. మానవసహిత అంతరిక్ష యాత్రలో వ్యోమగాముల భద్రతకు అత్యంత ముఖ్యమైన పారాచూట్ వ్యవస్థ పనితీరును పరీక్షించేందుకు చేపట్టిన "ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డ్రాప్ టెస్ట్ (ఐఏడీటీ-01)"ను విజయవంతంగా పూర్తి చేసినట్లు ఇస్రో ప్రకటించింది.

## తెలంగాణ పోలీసు
# వ్యవస్థలో మార్పులు

- తెలంగాణ పోలీసు బలగంలో 8.6 శాతమే మహిళా అధికారులు
- జాతీయ సగటు 12.32 శాతం కంటే తక్కువగా ఉన్న వైనం
- మహిళా పోలీసుల సదస్సులో వెల్లడైన కీలక గణాంకాలు

02



# తెలంగాణ పోలీసు వ్యవస్థలో మార్పులు..

తెలంగాణ పోలీసు శాఖలో మహిళా అధికారుల భాగస్వామ్యం జాతీయ సగటు కంటే తక్కువగా ఉందని తాజా గణాంకాలు వెల్లడిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 764 పోలీస్ స్టేషన్లలో మహిళా సిబ్బంది వాటా కేవలం 8.6 శాతంగానే ఉండగా, జాతీయ స్థాయిలో ఇది 12.32 శాతంగా ఉంది. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఓ సదస్సులో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. రాజబహదూర్ వెంకట్రామిరెడ్డి తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీలో 21, 22 తేదీలలో 'పోలీసుల్లో మహిళలు: లింగ సమానత్వ పోలీసింగ్ దిశగా చారిత్రక అడుగు' అనే అంశంపై రెండు రోజుల పాటు ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసులు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించారు. క్షేత్రస్థాయిలో లింగ వివక్ష, పదోన్నతుల్లో పరిమిత అవకాశాలు, సరైన మరుగుదొడ్ల సౌకర్యం లేకపోవడం, పని ప్రదేశంలో వేధింపులు, సుదీర్ఘ పని గంటలు వంటి సవాళ్లను పలువురు ప్రస్తావించారు. ఈ సదస్సు ముగింపు సందర్భంగా పోలీసు శాఖలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచడంతో పాటు, వారికి మెరుగైన అవకాశాలు, సౌకర్యాలు కల్పించేందుకు పలు తక్షణ, దీర్ఘకాలిక సంస్కరణలను ప్రతిపాదించారు.

# ఆకాశంలో భారత్‌కు అభేద్య కవచం..

భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) తన అమ్ములపొదిలో మరో శక్తిమంతమైన అస్త్రాన్ని చేర్చింది. దేశ రక్షణ సామర్థ్యాలను కొత్త శిఖరాలకు చేర్చే క్రమంలో శనివారం ఒడిశా తీరంలో ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డిఫెన్స్ వెపన్ సిస్టమ్ (ఐఏడీడబ్ల్యూఎస్) తొలి ప్రయోగ పరీక్షను విజయవంతంగా నిర్వహించింది. ఈ విషయాన్ని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సోషల్ మీడియా పోస్టులో వెల్లడించారు. ఈ చారిత్రాత్మక విజయంపై డీఆర్‌డీవో శాస్త్రవేత్తలను, భారత సాయుధ దళాలను, పారిశ్రామిక వర్గాలను రాజ్‌నాథ్ సింగ్ అభినందించారు. "ఐఏడీడబ్ల్యూఎస్ విజయవంతమైన అభివృద్ధికి కృషి చేసిన డీఆర్‌డీవో, సాయుధ దళాలు, పరిశ్రమలకు నా అభినందనలు. ఈ ప్రత్యేకమైన ప్రయోగ పరీక్ష మన దేశ బహుళస్థాయి గగనతల రక్షణ సామర్థ్యాన్ని రుజువు చేసింది. శత్రువుల వైమానిక దాడుల నుంచి దేశంలోని కీలక ప్రాంతాలకు, ముఖ్యమైన సంస్థలకు ఇది మరింత పటిష్ఠమైన రక్షణ కల్పిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు.

# భారత్ లో పర్యటించనున్న జెలెన్ స్కీ

ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్ స్కీ త్వరలో భారత్ లో పర్యటించనున్నట్లు సమాచారం. ఇరు దేశాల మధ్య సంబంధాలను మెరుగు పర్చుకోవడమే ఈ పర్యటన ఉద్దేశమని ఉక్రెయిన్ రాయబారి ఒలెక్సాండర్ పోలిష్ చుక్ తెలిపారు. జెలెన్ స్కీ పర్యటనకు సంబంధించి తేదీలను ఖరారు చేయడంపై కసరత్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గతేడాది ఆగస్టులో కీవ్ ను సందర్శించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీని భారత్ కు ఆహ్వానించారు. ఉక్రెయిన్‌లో శాంతి కోసం ప్రధాని మోదీ ఒత్తిడి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పలు సందర్భాల్లో ఉక్రెయిన్, రష్యా మధ్య శాంతి కోసం వాదిస్తూ "ఇది యుద్ధ యుగం కాదు" అని నొక్కి చెప్పారు. పుతిన్, జెలెన్ స్కీలతో టెలిఫోన్ సంభాషణలు జరిపారు. భారతదేశం రెండు దేశాల మధ్య శాంతిని కోరుకుంటుందని వెల్లడించారు. మరోవైపు, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కూడా ఈ ఏడాది చివరలో భారత్ కు రానున్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న హెల్పింగ్ హ్యాండ్స్ యూనియన్

**- : 2008 - 2009 ఎస్ఎస్సి బ్యాచ్ విజ్ఞాన జ్యోతి హై స్కూల్**



శాలిగౌరార ఆగస్టు 24( నిజం చెబుతాను) ఇటీవల ప్రమాదవశాత్తు రైలు కింద పడి చనిపోయిన బండారు మహేష్ (పి ఈ టి )కుటుంబానికి శాలిగౌరారం మండల పరిధిలోని విజ్ఞాన జ్యోతి హై స్కూల్ 2008 – 2009 పదవ తరగతి పూర్వ విద్యార్థులు 27000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు వీరు బండారు యమున బండారు అనుష చిరబోయిన సునీత ఎంపల్ల మౌనిక మద్ది మధురిమ రామడుగు వందన మామిడిపెల్లి పూజ రావుల శంకర్ భాష బోయిన శంకర్ బొడ్డు రమేష్ వడ్లకొండ రమేష్ పడాల నాగరాజు పడాల మధు వడ్లకొండ నాగరాజు వడ్లకొండ హరీష్ సైదుల హరీష్ మహేశ్వర వెంకన్న సూరారం రాజశేఖర్ తందారి నరేష్ బొడ్డు రమేష్ ప్రణయ్ తరంగా అనుముల నాగరాజు సాయికుమార్ గౌర బీరప్ప కొయ్యడ స్పందన కోయాడ సౌమ్య బుడిగ దీప్తి ఎస్.కె సోనీ ఎల్మకంటే అనూష బండపల్లి అనూష బొమ్మగాని చిన్న బాలరాజు వేముల కుమార్ మొలుగూరి రజిత నూతి నాగరాజు ఆదే నాగరాజు గండమల్ల నాగార్జున ఆర్థిక సహాయం చేశారు

# పాత జనగాం హైవే ను మరమ్మత్తులు చేయాలనీ సిపిఎం డిమాండ్





ఆలేరు ఆగస్టు 24 (నిజం చెపుతాం) ఆలేరు నుండి గుండ్ల గూడెం మీదుగా పెంబర్తి గేట్ వరకు వెళ్ళే పాత జనగాం హైవే గుంతల మయమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అట్టి రహదారిని తక్షణమే మరమ్మత్తులు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నాడు పటేల్ గూడెం గ్రామ శాఖ ఆధ్వర్యంలో సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఆలేరు నుండి గుండ్ల గూడెం,శివలాల్ తండా,పటేల్ గూడెం,శ్రీనివాస పురం,పెంబర్తి వరకు రోడ్డు పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా రహదారి పూర్తిగా గుంతల మయమై ఉందని,ప్రయాణం చేసే వారికి నరక యాతనలా మారిందని మండల కార్యదర్శి తెలిపారు. రోజూ నాలుగు గ్రామాల ప్రజలు చిన్న అవసరం కోసం కూడా ఆలేరుకు ఈ రోడ్డు ద్వారానే వెళ్లాలనీ,వందలాది మంది ఉద్యోగ నిమిత్తం హైదరాబాద్ కు ఈ రహదారి మీదుగా ప్రయాణిస్తారు. రహదారి పరిస్థితి దారుణంగా ఉండటం వలన ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. అందువల్ల ప్రభుత్వం తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు నల్ల మాస తులసయ్య,పిక్క గణేష్,వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బొమ్మకంటి లక్ష్మీనారాయణ,విడిగొండ వాలి,గ్యార భాస్కర్,కొండం సుధాకర్ రెడ్డి,బండ శ్రీనివాసులు,కేతావత్ లాలు,నర్సయ్య,శ్రీహరి,స్వామి,శ్రీను తదితరులు పాల్గొన్నారు

# నేడు ప్రజావాణి రద్దు



మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్,ఆగస్టు, 24 (నిజం న్యూస్) నేడు (అనగా) ఆగస్టు 25, సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడడం లేదు , జిల్లాస్థాయి అధికారులందరూ అన్ని మండల కేంద్రాలు, క్షేత్రస్థాయిలో "రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమం" లో నిమగ్నమై ఉండడం వలన ప్రజావాణి నిర్వహించడం లేదని, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు,కావున ప్రజలు ఈ ప్రకటనను గమనించి సోమవారం ప్రజావాణి దరఖాస్తులతో కార్యాలయమునకు రావద్దని కలెక్టర్ కోరారు.

# సురవరం సుధాకర్ రెడ్డి కి ఘన నివాళి





**- వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 24 (నిజం చెపుతాం)రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదివారం సురవరం సుధాకర్ రెడ్డి భౌతికఖాయం వద్ద నివాళులు అర్పించారు. హైదరాబాద్ హిమయత్ నగర్ లో మఖ్దుమ్ భవన్ లో సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకాయం వద్ద వారు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. నిబద్ధతతో పనిచేసే నాయకులు కొందరే ఉంటారని అలాంటి నిబద్ధతగల నాయకులలో ఒకడైన సురవరం సుధాకర్ రెడ్డి పేరు చిరస్మరణీయమని వారు పేర్కొన్నారు.


# టి - పాయింట్ ను ఆకస్మిక తనిఖీ చేసిన గోపాల్ నారాయణ...



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 24 (నిజం చెపుతాం) నేడు ఆదివారం ఏన్ హెచ్ 44 షాద్ నగర్ లో టీ పాయింట్ షాప్ లో టీ పౌడర్ మరియు తేనె ను పరిశీలించడం జరిగింది. రెండింటిలో 70% మాత్రమే నాణ్యత ఉంది అని నిర్ధారించడం జరిగింది. టీ పాయింట్ క్యాంటీన్లో నాణ్యతలేని పౌడర్ ను వాడరాదని చెప్పడం జరిగింది.

# ప్రత్యేక నోడల్ అధికారిగా నియమితులైన డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు

**- లంబాడి ఐక్యవేదిక లైవ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బానోత్ యాకస్వామినాయక్**



కొత్తగూడ మండల రిపోర్టర్ ఆగష్టు 24(నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లాలోని బయ్యారం, ముల్కనూర్, గార్ల, గంగారం, గంధంపల్లి, కొత్తగూడా, గూడూరు (అయోధ్యపురం), కోమట్లగూడెం, తీగలవేణి ప్రభుత్వ ఆసుపత్రుల పరిధిలో జరుగుతున్న జాతీయ ఆరోగ్య మిషన్ మరియు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కార్యక్రమాల అమలు పర్యవేక్షణతో పాటు, ఈ వర్షాభావ పరిస్థితుల్లో విషజ్వరాలు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా కట్టడి చర్యలు తీసుకోవడం కోసం ప్రత్యేక నోడల్ అధికారిగా నియమించబడిన శ్రీ డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాముఈ సందర్భంగా, గిరిజన ఏజెన్సీ ప్రాంత ప్రజలకు మరింత మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలని మనసారా ఆకాంక్షిస్తున్నాము అని లంబాడి ఐక్యవేదిక లైవ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటర బానోత్ యాకస్వామినాయక్ తెలిపారు

# యజ్ఞ హాస్పటల్ శ్రీకాంత్ వారిబృందంచే కొనసాగిన ఉచిత మెగా వైద్య శిబిరం





బాపట్ల, (నిజం చెప్పుతాం) యజ్ఞ హాస్పిటల్, బాపట్ల వారు ఈరోజు కాకుమానులో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో మొత్తం 250 మంది రోగులకు ఉచిత వైద్య సేవలు అందించారు. ఈ శిబిరంలో ప్రముఖ వైద్యులు డా. యజ్ఞ శ్రీకాంత్ బెలంకొండ (జనరల్ % డ% గుండె వైద్య నిపుణులు), డా. మాధవి చెలంకొండ (రేడియాలజిస్ట్), డా. బి. పవన్ కుమార్ (ఎముకలు, కీళ్ళ నిపుణులు) పాల్గొని రోగులకు ప్రత్యేక వైద్య సలహాలు ఇచ్చారు. ఉచితంగా రక్తపోటు, షుగర్, ఈసిజి, ఎక్స్-రే, బీపీ టెస్టులు నిర్వహించగా, అవసరమైన మందులు కూడా ఉచితంగా పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో యజ్ఞ హాస్పిటల్ ఈ శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ"ప్రజల ఆరోగ్యమే మా లక్ష్యం. ప్రతి ఒక్కరికీ మంచి ఆరోగ్య సేవలు చేరాలని మా కృషి" అని తెలిపారు. హాస్పిటల్ తరపున శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. 📞 మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నంబర్: 9848649728

# ఆల్ ఈజ్ వెల్ సభ్యుల చే జె.ఎన్.టి.యు లో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం




కాకినాడ, ఆగస్టు 24 (నిజం ప్రతినిధి):స్థానిక జె ఎన్ టి యు లో కాకినాడ ఆల్ ఈజ్ వెల్ సభ్యుల చే పర్యావరణ పరిరక్షణ లో భాగంగా మొక్కలు నాటడం మరియు అనవసరమైన మొక్కల ను ఏరివేసే క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలు చేపట్టారు. మరీ ఎక్కువ గా పెరిగిపోయన గడ్డి మరియు తుప్పలను గ్రాస్ కట్టర్ తో శుభ్రం చేసారు. ఆల్ ఈజ్ వెల్ స్థాపకులు కిషోర్ మాట్లాడుతూఒక చెట్టును నాటడం ద్వారా, మీరు మన పిల్లలకు పచ్చని స్థలాన్ని మరియు కల్తీ లేని ఆక్సిజన్‌ను అందించవచ్చని,స్థానిక మొక్కలతో తోటపనికి కూడా ఇది వర్తిస్తుందని. అవి తక్కువ నిర్వహణను కలిగి ఉండటమే కాకుండా, నీటిని ఆదా చేస్తాయని, కార్బన్ కాలుష్యాన్ని తగ్గిస్తాయని, ఎక్కువ ఎరువులు లేదా పురుగుమందులు అవసరం లేకుండా స్థానిక వన్యప్రాణుల ఆరోగ్యానికి మద్దతు ఇస్తాయని,పర్యావరణ పరిరక్షణ కోసం తపించే ప్రతి ఒక్కరూ మా సంస్థ కు ఒక చెట్టును దానం చేయవచ్చని అన్నారుకాకినాడ ఐడిఏ కార్యదర్శి డా అడ్డాల మట్లాడుతూపర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి అత్యంత ప్రభావవంతమైన మార్గాలు .. మీ ఆహారాన్ని స్థానికంగా ఎక్కువగా కొనడం లేదా మీరే పెంచుకోవడం, మీ ఆహార వ్యర్థాలను కంపోస్ట్ చేయడం, ఎక్కువ గా మొక్కలు నాటడం, కారును తక్కువగా ఉపయోగించడం, నీటిని ఆదా చేయడం, రసాయన వినియోగాన్ని తగ్గించడం, పర్యావరణ సమస్యల గురించి శ్రద్ధ వహించడమరియు ప్రకృతి తల్లితో మీ స్వంత సంబంధాన్ని పెంపొందించుకోవడం అని అన్నారుఈ పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం లో రవి వర్మ, రాజేంద్ర రెడ్డి, టి. వి. వి. ఎస్. ఎన్. రెడ్డి,స్వామి, కమలాకర్, చక్రధర్, తేజ, రమేష్, బాబి, సూర్య,వినోద్ పాల్గొని శ్రమదానం చేసారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి

కాకినాడ, ఆగస్టు 24 (నిజం ప్రతినిధి): పర్యావరణం పరిరక్షణ కొరకు వినాయక చవితి సందర్భంగా మన ఊరు మన బాధ్యత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వినాయకుని మట్టి ప్రతిమలు ఇంద్రపాలెం గ్రామంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రకరకాల రసాయనాలతో కూడిన రంగులు, ఇనుము, నీటిలో కరగని పదార్థాలతో తయారు చేసిన వినాయక ప్రతిమలతో నీరు కలుషితం అవుతుందని, తద్వారా పర్యావరణం పాడవడంతో పాటుగా ప్రజలకు ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని. మట్టి, బంక మట్టితో తయారు చేసిన వినాయకులతో నీరు శుద్ధికావడంతో పాటు నీటిలోని చేపలు, ఇతర ప్రాణులకు ఎలాంటి హాని ఉండదని అందువల్ల ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుడిని పూజించాలని. మా




మన ఊరు మన బాధ్యత స్వచ్ఛంద సమస్త ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ చేస్తున్నామని వారు పేర్కొన్నారు.

# గంగదారి సుధీర్ కుమార్‌కు ఘన సన్మానం

ఆలేరు ఆగస్టు 24 (నిజం చెపుతాం) సామాజిక సేవ కార్యకర్త గంగదారి సుధీర్ కుమార్ ఇటీవల సోషల్ స్మార్ట్ అవార్డు అందుకున్న సందర్భంగా ఆదివారం స్థానిక కేంద్రంలో కుమ్మరి సంఘం జిల్లా నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం జిల్లా నాయకులు జివికపల్లి వెంకటేష్,యాదగిరిగుట్ట మండలం కుమ్మరి సంఘం అధ్యక్షుడు మొలుగు నరసింహ,సత్యం,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల హామీలను అమలు చేయాలి: బీజేపీ డిమాండ్

ఆలేరు ఆగస్టు 24 (నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం డిమాండ్ చేశారు. బీజేపీ ఆలేరు మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం ఆలేరు ఎమ్మార్వో ఆంజనేయులుకి ప్రజా సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ కొలనుపాక గ్రామంలో వాగుపై బ్రిడ్జి నిర్మించాలని,గుండ్లగూడెం రైల్వే గేటు వద్ద అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని,కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి యూరియా సరఫరా ఇచ్చినప్పటికీ,స్థానిక నిర్లక్ష్యం వల్ల బ్లాక్ మార్కెట్ కు తరలించడం వల్ల ఎరువుల కొరత ఏర్పడిందని,రైతులకు పంట రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయాలని,కెనాల్ కాలువలను పూర్తి చేసి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. అంతేకాక స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక పోవడం వల్ల గ్రామాల్లో అభివృద్ధి ఆలస్యం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతకుముందు కొలనుపాక గ్రామంలో ర్యాలీ నిర్వహించి స్థానిక సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్,జిల్లా కౌన్సిల్ సభ్యులు భోగ శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శులు అంకిరెడ్డి శ్రీనివాస్,శేషత్వం అమరేందర్,వెంకటేష్,జిల్లా బీజేవైఎం అధికార ప్రతినిధి తీరాల శంకర్,నాయకులు రాజు,బైరి మహేందర్,కట్ట అమరేందర్ రెడ్డి,గడ్డం సందీప్,గిరిబోయిన పరుశరాములు,శివ,పృధ్వి,సంతోష్,రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ నేత సురవరం కు ఘన నివాళులు అర్పించిన ఏఐటియుసి నాయకులు





రామగుండం ఆగస్టు 24, (నిజం న్యూస్)సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి అనారోగ్యం తో మరణించిన విషయం తెలిసి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి నాయకులు హైదరాబాద్ లోని, మఖ్దూం భవన్ లో ఆయన పార్థీవ దేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో వామ పక్ష భావ జాలం పెంపొందించేందుకు కృషి చేసిన, మహనీయులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి అని, ఆయన మరణం సిపిఐ కి,ప్రజలకు, కార్మిక వర్గానికి తీరని లోటని, దేశానికి ఎంతో సేవ చేశారని ఆయన పేర్కొన్నారు. ఇంకా నివాళులు అర్పించిన వారిలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి కె.సారయ్య, భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్, శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి షేక్ బాజీ సైదా,సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్,వేణు మాధవ్ లు ఉన్నారు.

# కార్య నిర్వాహణాధికారిగా పదోన్నతి పొందిన పెద్ది గారి శ్రీకాంత్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 23 (నిజం చెపుతాం)ఉప్పల్ ఎంజిఆర్ఐ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న పెద్ది గారి శ్రీకాంత్ కు కార్యాలయ నిర్వహణ అధికారిగా పదోన్నతి లభించింది తెలంగాణ రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్రావు చేతుల మీదుగా కార్యనిర్వాహణాధికారి ( ఈవో ) పత్రాన్ని ఆయన తీసుకున్నారు దేవాదాయ శాఖలో 23 సంవత్సరాల క్రితం చేరి గత 18 సంవత్సరాలుగా ఎన్జీఆర్ఐ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో జూనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్నారు దేవాదాయ శాఖ అధికారులు సిబ్బంది అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు



# ర్యాగింగుకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 24 (నిజం చెపుతాం):- నిజామాబాద్ జిల్లా లో మెడికల్ విద్యార్థిపై ర్యాగింగ్ ఘటనను సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) నగర కార్యదర్శి.ఎం.సుధాకర్ ఖండిస్తూ ప్రకటన విడుదల చేశారు. నిజామాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ నాలుగవ సంవత్సరం



చదువుతున్న రాహుల్ అని మెడికోపై పీజీ మెడిసిన్ చేస్తున్న సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ చేసి,భౌతిక దాడికి పాల్పడడాన్ని తీవ్రంగాఖండిస్తున్నామన్నారు. బాధితుడిని మభ్యపెట్టి విషయాన్ని సర్దుమనిగేలా చేసే ప్రయత్నాలు మానుకొని, ర్యాగింగ్,దాడి చేసిన సీనియర్లపై కేసులు నమోదు చేసి,చట్ట ప్రకారం శిక్షించాలని వైద్య, పోలీస్ అధికారులను డిమాండ్ చేశారు. ప్రధమైన వైద్య వృత్తిలో సీనియర్ రెసిడెంట్లుగా ఉండి ఇలాంటి అమానుష చర్యలకు పాల్పడడం సిగ్గుచేటన్నారు. వీళ్లు డాక్టర్లుగా సమాజానికి ఏ విధంగా ఉపయోగపడతారని ప్రశ్నించారు. ఇలాంటివారు వైద్య వృత్తికే కలంకమన్నారు. ప్రభుత్వ మెడికల్,ఇంజనీరింగ్ కళాశాలల్లో ర్యాగింగ్ ఇంకా కొనసాగుతుందని ఆరోపించారు. అన్ని ప్రైవేటు ప్రభుత్వ విద్యాసంస్థల్లో ర్యాగింగ్ నిరోధక కమిటీలను పునరుద్ధరించాలని ర్యాగింగుకు పాల్పడ్డ వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అధికారులను డిమాండ్ చేశారు.

# భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అసెంబ్లీ కో కన్వీనర్ గా గొరిగే వెంకటేష్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 24 ( నిజం చెపుతాం )భాగ్యనగర్ గణేష్ ఉత్సవా సమితి ఉప్పల్ శాఖ ప్రస్తుత కన్వీనర్ అరటికాయల వంశీకృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సమావేశం నిర్వహించడం జరిగింది, ఇట్టి సమావేశంలో గొరిగే వెంకటేష్ ను ఏకగ్రీవంగా ఉప్పల్ భాగ్యనగర్ గణేష్ ఉత్సవా సమితి పెద్దల సమక్షంలో మల్కాజ్గిరి పార్లమెంట్ కో కన్వీనర్ రెవెల్లి రాజు, ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ చల్ల ప్రభాకర్ లు ప్రకటించడం జరిగింది. ఈ సమావేశంలో ఉత్సవ సమితి పెద్దలు గొరిగే కృష్ణ మహంకాళి లక్ష్మణ్ ముదిరాజ్ , రావుల బాలకృష్ణ గౌడ్,బొంగు రమేష్ గౌడ్,యు బి చారి,ఉత్సవ సమితి ప్రతినిధులు,మార్నెని ఫణిందర్, రెడ్డి గారి దేవేందర్ రెడ్డి, బోరంపేట మురళి కృష్ణ, గొరిగే వెంకటేష్, వర్కల రాజేందర్ గౌడ్, తీగ విట్టల్ రావు, దువ్వాల రమేష్, నామ శ్రావణ్, ఆకుల రాకేష్, ఈదులకంటి నవీన్ గౌడ్, ఆకుల



రిషికేష్, గుండె పునేందర్, తలారి విజయ్, దాడి సునీల్, సప్పిడి సందీప్ తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ త్వరలో పూర్తి కమిటీని ఏర్పాటు చేసుకుని అందర్నీ కలుపుకొని ముందుకెళ్తారని అన్నారు

# ఉప్పల్ ముదిరాజ్ భవన్ పూర్తి స్థాయి అభివృద్ధి





## - కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి హామీ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఆగస్టు 24 (నిజం చెపుతాం) ఉప్పల్ లోని ముదిరాజ్ భవన్ కు మంచి రోజులు రాబోతున్నాయి. ఆధునిక హంగులతో భవనం అందుబాటులోకి రానుంది. ఉప్పల్ ముదిరాజ్ భవన్ ను గతంలో కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి మున్సిపల్ నిధులతో నిర్మించారు. ఆ తర్వాత మిగతా పనులన్నీ కూడా పెండింగ్ లోనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో ముదిరాజ్ సంఘం ప్రతినిధుల ఆహ్వానం మేరకు ఉప్పల్ కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి పరమేశ్వర్ రెడ్డి ముదిరాజ్ భవనాన్ని పరిశీలించారు. ముదిరాజ్ భవన్ పూర్తి స్థాయిలో నిర్మాణానికి, ఇతర సౌకర్యాలను కూడా కల్పించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డిఈ వెన్నెల గౌడ్ ఏఈ రాజ్ కుమార్ మహంకాళి కృష్ణ, మామిళ్ళ బాలరాజు,ఈగ బాలయ్య ఈగ లక్ష్మణ్,రాపాక వెంకటేష్,ఈగ అంజయ్య,ఈగ శ్రీనివాస్,మహంకాళి రాజు,సల్లా ప్రభాకర్ రెడ్డి,తలారి జహంగీర్, కావలి రాము తదితరులు పాల్గొన్నారు.

# " ఆర్యవైశ్యులు రాజకీయ%శీ%గా ఎదగాలని అర్బన్ ఎమ్మెల్యే

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 24 (నిజం చెపుతాం): నిజామాబాద్ నగరంలోని వినాయక్ నగర్ లో గల మహాలక్ష్మి నగర్ వాసవి హై స్కూల్ బెల్దే భవన్ లో ఆదివారం నిర్వహించిన వాసవి యువజన సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథులుగా నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్యవైశ్య పెద్దలు,అధ్యక్ష, కార్యదర్శులు ఎమ్మెల్యేను ఘన స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ ఆర్య వైశ్యులు అంటేనే సమాజంలో సేవకు మారు పేరుగా అన్నదాన కార్యక్రమాల నుండి విద్య, వైద్యం,ఆధ్యాత్మికంగా అన్ని రంగాలలో సేవలందించడంలో ముందుంటారన్నారు. సంపద సృష్టించడంలోకూడా ముందుంటూ 80 శాతం పన్నులను ప్రభుత్వాలకు చెల్లిస్తున్నారని,ప్రభుత్వాలు ఇచ్చే ఉచిత పథకాల్లో కూడా మన సేవ ఉన్నందుకు గర్వాంగా ఉందన్నారు. అన్ని రంగాలలో ముందున్న మనం ఒక రాజకీయ రంగంలో వెనుకపడిపోతున్నామని, అంతే గాకుండా రాజకీయంగా కూడా ఆర్యవైశ్యులు ఎదగాలని,తద్వారా ప్రభుత్వ ఏర్పాటులో మనం కీలక పాత్ర పోషించాలని అన్నారు. స్వాతంత్రం వచ్చి 76 ఏళ్ళు అయినా అగ్రవర్ణాల పేదల అభివృద్ధి గురించి ఏ నాయకుడు ఆలోచించలేదని బిజెపి మోదీ అధికారంలోకి వచ్చాక అగ్రవర్ణంలో ఉన్న పేదల గురించి ఆలోచించి ఈ డబ్లు ఎస్ రిజర్వేషన్ 10 శాతం కల్పించిన ఘనత మోదీకి బిజెపి పార్టీకి దక్కుతుందని అన్నారు. యువజన సంఘం ఏకగ్రీవంగా ఎన్నికైన వారందరిని అభినందిస్తూ ఈ గెలుపుతో తమ బాధ్యత మరింత



పెరిగిందనే విషయం నూతన అధ్యక్ష,కార్యవర్గం గుర్తుపెట్టుకోవాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో సంఘ అభివృద్ధిలో కృషి చేయాలనీ విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పట్టణ సంఘం అధ్యక్షులు. ధన్ పాల్ శ్రీనివాస్ గుప్తా నూతనంగా ఎన్నికైన యువజన సంఘంలో అధ్యక్షుడిగా తోడుపునూరి అంజయ్య గుప్తా,ప్రధాన కార్యదర్శి కొండ నర్సింగ్ రావు గుప్తా,కోశాధికారి పసుపునూరి రఘునాథ్ గుప్తా,సంఘ పెద్దలు పాల్గొన్నారు.

# మానవత్వంతో కొందరు ఆర్థిక సాయం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 24 (నిజం చెపుతాం):- నిజామాబాద్ ఇందల్వాయి మండలం సిర్నాపల్లి గ్రామం లో మార్కల రాజు, రావలీల( ఎస్సీ )వారి ఇల్లు అగ్ని ప్రమాదంలో పూర్తిగా కాలిపోవడం జరిగింది. బాధిత కుటుంబనికి మాజీ ఎంపీపీ ఇమ్మడి.గోపీ రూ. 10,000 ఆర్థిక సహాయం అందజేశారు. తన వంతు సహాయం కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ. ఆధ్వర్యంలో రూ. 5000. రూపాయలు అందజేశారు. సిర్నాపల్లి గ్రామా ఉపసర్పంచ్ నవీన్ గౌడ్. 25 కిలోల బియ్యం నిత్యఅవసర సరుకులు అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు చుక్కబొట్ల. గంగమని కొత్త చీరలు,యాచారం. సాయిలు 25 కిలోల బియ్యం. ఈ కార్యక్రమం లోమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. నవీన్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంతోష్ రెడ్డి, ఎల్ఐసి గంగాధర్, గన్నారం గ్రామ అధ్యక్షుడు బద్దం రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు. దామ సుమన్ ఉపాధ్యక్షులు. రోహిత్ గౌడ్, సిర్నాపల్లి గ్రామ నాయకులు నవీన్ గౌడ్, గంగామణి,జమిల్,యాచారం సాయిలు పాల్గొన్నారు.



# భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అసెంబ్లీ కో కన్వీనర్ గా గౌరిగే వెంకటేష్





మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బ్యూరో ఆగస్టు 24 ( సూర్య దిశ )భాగ్యనగర్ గణేష్ ఉత్సవా సమితి ఉప్పల్ శాఖ ప్రస్తుత కన్వీనర్ అరటికాయల వంశీకృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సమావేశం నిర్వహించడం జరిగింది, ఇట్టి సమావేశంలో గౌరిగే వెంకటేష్ ను ఏకగ్రీవంగా ఉప్పల్ భాగ్యనగర్ గణేష్ ఉత్సవా సమితి పెద్దల సమక్షంలో మల్కాజ్గిరి పార్లమెంట్ కో కన్వీనర్ రెవెల్లి రాజు, ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ చల్ల ప్రభాకర్ లు ఉప్పల్ అసెంబ్లీ కో కన్వీనర్ గా ప్రకటించడం జరిగింది . ఈ సమావేశంలో ఉత్సవ సమితి పెద్దలు గౌరిగే కృష్ణ మహంకాళి లక్ష్మణ్ ముదిరాజ్ , రావుల బాలకృష్ణ గౌడ్,బొంగు రమేష్ గౌడ్,యు బి చారి,ఉత్సవ సమితి ప్రతినిధులు,మార్నెని ఫణిందర్, రెడ్డి గారి దేవేందర్ రెడ్డి, బోరంపేట మురళి కృష్ణ, గౌరిగే వెంకటేష్, వర్కల రాజేందర్ గౌడ్, తీగ విట్టల్ రావు, దువ్వాల రమేష్, నామ శ్రావణ్, ఆకుల రాకేష్, ఈదులకంటి నవీన్ గౌడ్, ఆకుల రిషికేష్, గుండె పునేందర్, తలారి విజయ్, దాడి సునీల్, సప్పిడి సందీప్ తదితరులు పాల్గొన్నారు,

# పేరుకుపైలట్ గ్రామము అభివృద్ధి శూన్యం



హుజూర్నగర్ మండలం ఆగస్టు 24 నిజం చెపుతాం న్యూస్ (రూరల్) హుజూర్నగర్ మండలం వేపలసింగార గ్రామంలో బోటు మీద బజారు బారెడు సుజాత ఇంటి దగ్గర నుండి బోటు మీదికి పోయే బజారు కి ఆ బజారు ప్రజలు మట్టి తోలుచుకుంటున్నారు గ్రామంలో అన్ని బజార్లు సిసి రోడ్లు ఉన్న మా బజారుకు మాత్రం సిసి రోడ్డుకు నోచుకోలేకపోయింది ఎన్నోఏళ్లగా ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నాము కానీ సిసి రోడ్డు మాత్రం ఏ రాజకీయ నాయకుడు వేయలేకపోయారు సర్పంచులు వస్తున్నారు పోతున్నారు కానీ మా రోడ్డు మాత్రం సిసి రోడ్డుకు నోచుకోవడం లేదు గ్రామంలో మన ఊర్లో జరిగిన అభివృద్ధి అంతా మండలంలో ఎక్కడ జరగలేదని చెప్పుకోడానికి తప్ప సమస్యలు ఎక్కడెక్కడే ఉన్నాయి నాలుగు రోజుల క్రితం అర్జునవాడలోని వీధి స్తంభాలకు అంబేద్కర్ యువజన సంఘం వారు సుమారు 20 నుండి 30 బల్బులు కొని హరిజనవాడలో ఎక్కడెక్కడ బలుపులు లేవు వారు వేయటం జరిగింది ఈరోజు చూస్తే బోర్డు మీద బజారు ప్రజలు రాజకీయ నాయకులు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని మా బజార్ ను మేము బాగు చేసుకుంటామని మట్టి తోలించుకోవడం జరుగుతున్నది గ్రాములు ఇచ్చారు గాని మిగతా అభివృద్ధి పరిచారు ఇంద్ర మహిళలు కూడా ఒక బిల్లు రెండు బిల్లు వచ్చిన తర్వాత కూడా స్లాబ్ బిల్లు పడక ఇబ్బందులు పడుతున్న ఇందిరమ్మ లబ్ధిదారులు కొంతమందికైతే బేస్ మెంట్ బిల్లు రాలేదని అంటున్నారు అప్పులు తెచ్చుకొని బేస్ మెంటు కట్టి అప్పుల అయినాయి రేపు ఓట్ల కోసం వచ్చే నాయకులను మా బజార్ కిఎట్లా వచ్చి ఓట్లు అడుగుతారు వచ్చిన వారిని నిలదీస్తామని బజార్ ప్రజలు అంటున్నారు

# ఆపుకోవాల్సిందే..!

**- నాగారం మండలం ఏర్పడి దాదాపు తొమ్మిది సంవత్సరాలు**
**- ప్రజా మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు**
**- అత్యవసర పరిస్థితిలో అవస్థలు, స్పందించని అధికారులు, పాలకులు**
**- తీవ్ర ఇబ్బందులు పడుతున్న నాగారం ప్రజలు, యువత**
**- అధికారులు, పాలకులు, స్పందించాలని నాగారం మండల ప్రజల డిమాండ్**



నాగారం ఆగస్టు 24. నిజం చెపుతాంనాగారం మండలం ఏర్పడి దాదాపు తొమ్మిది సంవత్సరాలు అవుతున్న మౌలిక సదుపాయాలైన ప్రజా మరుగుదొడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజల నుండి తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండల కేంద్రానికి వివిధ గ్రామాల నుండి ప్రజలు,యువత, తాసిల్దార్, పోలీస్ స్టేషన్, మీసేవ, కెనరా బ్యాంక్, వ్యవసాయ శాఖ, ట్రాన్స్కో, ఇరిగేషన్, పి ఆర్ ఏ ఈ,ఎంఈఓ, మహిళా సమాఖ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఎంపీడీవో,ప్రభుత్వ కార్యాలయాలకు నిత్యం పనుల నిమిత్తం వస్తుంటారు, కానీ మండల కేంద్రంలోని నాగారం బంగ్లాఎక్స్ రోడ్లో ప్రజా మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకటికి, రెండుకు, పోవడానికి తీవ్ర అవస్థలు పడుతున్నామని, అత్యవసర పరిస్థితుల్లో అప్పుకోవాల్సిందని, ఆవేదన చెందు తున్నారు. అధికారులు, పాలకులు, స్పందించి మండల కేంద్రంలో ని నాగారం బంగ్లా ఎక్స్ రోడ్లోలో సులభ కాంప్లెక్స్ లు నిర్మించాలని నాగారం మండల ప్రజలు, యువజన సంఘాలు, కోరుతున్నారు

# పద్మశాలి సంఘం నూతన పట్టణ కమిటీ ఎన్నిక



వలిగొండ ఆగస్టు 24 (నిజం చెపుతాం) మండల కేంద్రంలో పద్మశాలి సంఘం నూతన పట్టణ కమిటీ ఎన్నుకున్నారు. ఆదివారం సాయిగణేష్ ఫంక్షన్ హాల్లో పద్మశాలి కులస్తులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా సాయిని యాదగిరి, అధ్యక్షులుగా గంజి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు దొంత శ్యామ్ సుందర్, కందగట్ల వెంకటేశం, ప్రధాన కార్యదర్శి రచ్చ సంతోష్, కోశాధికారి నామాల జగన్మోహన్, సహాయ కార్యదర్శి ఎక్కలదేవి శ్రీనివాస్, సంస్కృతిక కార్యదర్శి యలగందుల లెనిన్, డైరెక్టర్లు పెండెం విగ్నేష్, గంజి ఉపేందర్, గర్దాస్ మనోహర్, బడుగు లింగస్వామి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన అధ్యక్షులు గంజి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన కుల పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ నాకు ఇచ్చిన బాధ్యతను నిస్వార్ధంగా, సమర్థవంతంగా నిర్వహిస్తానని వలిగొండ పద్మశాలి సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బడుగు సత్యనారాయణ, గంజి నారాయణ, దొంత శంకరయ్య, జెల్ల నరేందర్, ఐటిపాముల కుమార్, ఐటిపాముల ప్రభాకర్, ఐటిపాముల రవీంద్ర, గంజి బాలనరసింహ, కూరపాటి భూమయ్య రాపోలు సుధాకర్, గుంటి రవీందర్, పున్న ఆంజనేయులు, బోడ కుమార్, మిర్యాల భాస్కర్, మిర్యాల వెంకటేశం, రాపోలు శ్రీను, వంగరి రమేష్, మిరియాల శీను, పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

# యువత క్రీడారంగంలో జీవితంలోనూ సత్తా చాటాలి

**- నల్ల శ్రీకాంత్ జాంభవ్ ఎం ఎస్ ఎఫ్ దేవరకొండ నియోజకవర్గం ఇన్చార్జ్**




చింతపల్లి ఆగస్టు 24 నిజం చెపుతాం. చింతపల్లి మండల, నసర్లపల్లి గ్రామంలో యువత క్రీడారంగంలోకి రావాలని ఎమ్మెస్ ఎఫ్ దేవరకొండ నియోజకవర్గం ఇన్చార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్ ప్రాథమిక పాఠశాలలో గ్రామ యువతకు ఆదివారం.వారి వంతుగా క్రీడా సామాగ్రి, వాలీబాల్ నెట్ అందజేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ క్రీడలు మనిషికి మానసిక ఆరోగ్యంతో పాటు శారీరక ఆరోగ్యాన్ని కూడా అందిస్తుందనడం. అందుకే స్కూల్ స్థాయి నుంచి పిల్లలకు ఆటలను ఓ భాగం చేస్తుంటారు.అంతేకాకుండా క్రీడలకు ఉన్న ప్రాముఖ్యతను చాటి చెబుతూ ప్రభుత్వాలు సైతం పలు కార్యక్రమాలను నిర్వహిస్తుంటుంది. ఎలాంటి కష్ట సమయాల్లోనైనా క్రీడలు నమ్మకాన్ని, సంతోషాన్ని ఇస్తాయి. ఆటలను ప్రతీ ఒక్కరూ అలవాటుగా మార్చుకోండి. మీతో పాటు మీ పక్కన ఉన్న వారిని పాల్గొనడానికి కృషి చేయండి.ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి పరమేష్,రాశిక శివకృష్ణ, ఆదినారాయణ, షేక్ నజీర్, నల్లవెల్లి నరసింహ, హరికృష్ణ, చింటూ, తదితరులు పాల్గొన్నారు.

# మాంసపు దుకాణాలను పరిశీలించిన అధికారులు

హుజూర్ నగర్ ఆగస్టు 24 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ మున్సిపాలిటీ పరిధిలో వివిధ రకాల మాంసపు దుకాణాలను కోదాడ ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి. పెంటయ్య మరియు మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ మేరిగ అశోక్ సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. హుజూర్నగర్ పట్టణంలో గొర్రెలు మేకలు పశువులు పంది చేపల మాంసం విక్రయించు దుకాణాలు 40 వున్నట్లుగా గుర్తించగా అట్టి దుకాణాలలో తనిఖీలు నిర్వహించగా 16 దుకాణాలు మార్కెట్లలో మాంసం విక్రయిస్తున్నారని, 03 దుకాణాలలో ఇండ్ల మధ్యలో మాంసం విక్రయిస్తున్నారని అదేవిధంగా 21 దుకాణాలు రోడ్ల పైన మాంసం విక్రయిస్తున్నట్లుగా గుర్తించారు. ఇట్టి సమగ్ర రిపోర్టుని పై అధికారులకు నివేదించనున్నట్లు వారు తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ శ్రీనివాస్ మరియు మున్సిపల్ శానిటరీ జవాన్లు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు



# కార్మికుల సమస్యల పై సి అండ్ ఎండి ని కలిసిన గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు



రామగుండం ఆగస్టు 24,( నిజం న్యూస్) కీలక ఖనిజాల అన్వేషణ టెండర్ ను సింగరేణి దక్కించుకోవడం శుభ పరిణామం. లాభాల్లో 35 శాతం వాటా త్వరగా చెల్లించాలిప్రతి నెలా మెడికల్ బోర్డు ను ఏర్పాటు చేసి అనారోగ్యం తో బాధపడుతున్న కార్మికుల ను అన్ ఫిట్ చేయాలి.గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సి అండ్ ఎండి బలరాం నాయక్ ని గుర్తింపు సంఘం ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య,ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు శనివారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో కలిసారు. ఈ సందర్భంగా..వారు మాట్లాడుతూ,కర్ణాటక రాష్ట్రంలోని దేవదుర్గ ప్రాంతంలో బంగారం రాగి,ఖనిజ సంపద ఉండటం వల్ల ఆ గనుల అన్వేషణ కొరకు ఈనెల 13,14,15 తేదీలలో కేంద్ర ప్రభుత్వం ఆన్లైన్ ద్వారా టెండర్ ప్రక్రియ నిర్వహించిందని, వందలాది కంపెనీలు ఈ గనుల అన్వేషణ లైసెన్సును దక్కించుట కొరకు పోటీ పడగా నిపుణులైన మన అధికారుల బృందం సమయస్ఫూర్తిగా వ్యవహరించి ఈ గనుల లైసెన్సును పొందిందని వారు తెలిపారు.ఈ గనుల లైసెన్సు పొందటం మూలంగా త్వరలోనే, మన సింగరేణి అన్వేషణ విభాగం ద్వారా బంగారం,రాగి గనుల అన్వేషణ జరుగుతుందని, తద్వారా ఈ గనులను ఎవరు దక్కించుకున్నా ఆ సంస్థ రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించే రాయల్టీ మొత్తం నుండి సింగరేణి సంస్థకు ఆ గనులు ఉ న్నంతవరకు 37.75 శాతం రాయల్టీని చెల్లించుతుందని వారు పేర్కొన్నారుఈ గనులు దక్కుటకు కృషిచేసినందుకు సంస్థ సి అండ్ ఎండి బలరాం నాయక్ ను నాయకులు అభినందించారు. అదేవిధంగా 2024-2025 ఆర్థిక సంవత్సరంలో..సంస్థ కు వచ్చిన లాభాల నుండి బొగ్గు గని కార్మికులకు 35 శాతం లాభాల్లో వాటాను వెంటనే చెల్లించాలని కోరగా,త్వరలోనే ఈ వాటాను కార్మికులకు చెల్లించే విధంగా కృషి చేస్తానని సి అండ్ ఎండి తెలిపారని వారు పేర్కొన్నారు. అదేవిధంగా జూలై నెలలో అనారోగ్యం తో బాధపడుతున్న రిఫరల్ ఉద్యోగులకు మెడికల్ బోర్డు నిర్వహించి చాలా తక్కువ మందిని ఇన్వాల్యుడేషన్ చేశారని,కార్మికులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని వారు సి అండ్ ఎండి కి వివరించడం తో పాటు, అలా కాకుండా ప్రతి నెలా మెడికల్ బోర్డు నిర్వహించి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఉద్యోగికి ఇన్వాల్యుడేషన్ చేయాలని కోరడం జరిగిందని వారు తెలిపారు.మెడికల్ బోర్డు ను సమీక్షించి ప్రతి నెలలో నిర్వహించి అర్హులైన వారికి అనిఫిట్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని సి అండ్ ఎండి తెలిపారని వారు పేర్కొన్నారు. అదేవిధంగా ఇల్లందు ఏరియాలో ప్రారంభం అవుతున్న కె ఓ సి గనికి సంబంధించిన ఆ ప్రాంత వాసులకు పునరావాస ప్యాకేజీ వారికి అనుకూలంగా అమలు చేస్తూ, యాజమాన్యమే ఈ గనిని నడపాలని కోరడం జరిగిందని వారు తెలిపారు. త్వరలోనే ఈ ప్రక్రియను పూర్తి చేసి కేఓసి ఓపెన్ కాస్టును అందుబాటులోకి తెస్తామని చైర్మన్ తెలిపారని వారు పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు మిర్యాల రంగయ్య, కే. సారయ్య, కే వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్య, కాంట్రాక్ట్ కార్మిక సంఘం బెల్లంపల్లి రీజియన్ ప్రధాన కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్ తో పాటు, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 25న ఆర్ కృష్ణన్న చేపడుతున్న సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలి

హుజూర్ నగర్ ఆగస్టు 24 నిజం చెపుతాం న్యూస్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ నియోజకవర్గం అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు : బీసీలకు స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు కల్పించాలని ఈ నెల 25న ఇందిరాపార్కు వద్ద జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణన్న చేపడుతున్న సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని హుజూర్నగర్ నియోజకవర్గ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని బీసీ భవన్ లో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చినవన్నీ అమలు చేయాలి అని, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలకు పోవాలని, బీసీలు అంటే కేవలం ఓట్లు వేసే యంత్రాలుగానే భావిస్తున్నారని. బీసీలు రాజకీయంగా 14% దాట లేదని, ఉద్యోగ పరంగా 12% దాట లేదని,60 శాతం ఉన్న బీసీలకు 79 సంవత్సరాలుగా అన్యాయమే జరుగుతుంది అని అన్నారు. బీసీ బిల్లుల అమలు విషయమై ప్రజా పోరాటంతో పాటు న్యాయపోరాటం కూడా చేయాల్సి ఉందన్నారు. రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన రెండు బీసీ బిల్లులు గవర్నర్ వద్ద పెండింగులో వున్నాయి అని. మూడు నెలలు గడిచి పోయిన. ఆ బిల్లులను వారు తిరస్కరించడం గాని ఆమోదించడం గాని చేయలేదు అని. గతంలో ఇదే మాదిరి తమిళనాడు ప్రభుత్వం బిల్లులను గవర్నర్ కు పంపినప్పుడు గవర్నర్ సుదీర్ఘకాలం పాటు పెండింగ్ లో పెట్టడం జరిగింది అని ఈ విషయంలో తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టుకు పోవడం జరిగిందన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం బిల్లు అంగీకరించారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని ఈనెల 25వ తేదీన కృష్ణన్న చేపట్టే సత్యాగ్రహ బీసీలు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి రావూరి ఇందిరమ్మ, ఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి, హుజూర్నగర్ మండల ప్రధాన కార్యదర్శి యరగాని గురుస్వామి గౌడ్, మర్రిగూడెం గ్రామ అధ్యక్షుడు కడియాల అశోక్, లక్కవరం గ్రామ అధ్యక్షులు ఓరుగంటి మధు, గోపాలపురం యూత్ అధ్యక్షుడు చీకూరి అశోక్ గౌడ్ వార్డు అధ్యక్షులు కర్నే కృష్ణ, వట్టికూటిశ్రీనివాస్ గౌడ్, గంజి శివ, కొట్టు శేఖర్, కొత్తూరి బ్రహ్మచారి ,శెట్టి శ్రీనివాస్, వేముల అఖిల్, నిమ్మరగోటి శివ, గొట్టే ఆంజనేయులు, మేకల సైదయ్య, పిల్లి శివ, ఆవుల వెంకటేశ్వర్ గౌడ్, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, జక్కుల వెంకటేశ్వర్లు వార్డు మహిళా అధ్యక్షులు ముత్యం నాగమణి, కంబాల సీతమ్మ, సరస్వతి, కే సీతమ్మ ,కంచర్లకుంట్ల లలిత తదితరులు పాల్గొన్నారు




Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# నింగికి ఎగిసిన ఉద్యమ ధృవతార ధ్రువతారం

**- అంతిమయాత్రలో పాల్గొన్న తొర్రూరు సిపిఐ మండల నాయకులు**

తొర్రూరు ఆగస్టు 24(నిజం చెప్పుతాం)సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి నీ హైదరాబాద్ ముగ్దుంభవన్ లో నివాళులర్పించిన తొర్రూర్ మండల నాయకులు సిపిఐ సీనియర్ నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు , సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్ హైదరాబాద్ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో కామ్రేడ్. సుధాకర్ రెడ్డి సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో ఘనంగా అంతిమయాత్రలో పాల్గొని నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కామ్రేడ్ సుధాకర్ రెడ్డి గారు, సమాజంలో పేదలు, కార్మికులు, రైతులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిస్కారం కోసం ఉద్యమాలు నిర్వహించడం తో పాటు, చట్ట సభలలో పోరాడినారని, వారు అన్నారు. విద్యుత్ చార్జీలు పెంపు, రైతు సంక్షోభం, కార్మికుల హక్కులు, వ్యక్తుల ఆర్థిక, సామాజిక హక్కుల రక్షణకు ఆయన జీవితం మొత్తం పోరాటం సాగించారని వారు అన్నారు. నిరుద్యోగ



సమస్య నిర్మూలించి అర్హులు అందరికి ఉద్యోగాలు ఇవ్వాలని, చేసిన ఉద్యమంలో కీలకంగా నిలిచి, యువజన, విద్యార్థుల రాజకీయ హక్కులకు గట్టిగా నిలిచారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కార్యదర్శి గట్టు శ్రీమన్నారాయణ సిపిఐ మండల సహాయ కార్యదర్శిలు గణపురం లక్ష్మణ్ అమ్మపురం గ్రామ శాఖ కార్యదర్శి బూరుగు యాదగిరి, రైతు సంఘం నాయకులు కోటగిరి యకాంతం తదితరులు పాల్గొన్నారు.

# వాత్సల్యలో ప్రజాపిత బ్రహ్మకుమారి వారి రక్తదాన శిభీరం

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: ఆగస్టు:23(నిజం చెపుతాం) ప్రజాపిత బ్రాహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో జాతీయ రక్తదాన శిబిరం అనంతరంలోని వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ లో ఏర్పాటు చేయడం జరిగింది.బ్రహ్మకుమారీల మాజీ చీఫ్ అడ్మినిస్ట్రేటర్ రాజయోగిని దాది ప్రకాశమణి జీ 18వ వర్ధంతి సందర్భంగా యూనివర్సల్ బ్రదర్‌హుడ్ రోజుని పురస్కరించుకొను భారతదేశం మరియు నేపాల్‌లో రక్తదాన కార్యక్రమం ద్వారా గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ను సృష్టించనున్నట్లు ఇంచార్జి బికె చంద్రవతి అక్కయ్య తెలిపారు.ఈ మెగా ప్రచారాన్ని ఆగస్టు 17న న్యూఢిల్లీలో కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ జె.పి.నడ్డా ప్రారంభించారు. దీని కింద,ఆగస్టు 22 నుండి 25 వరకు దేశవ్యాప్తంగా 1500 బ్రహ్మకుమారీ సేవా కేంద్రాల్లో ఒకేసారి భారీ రక్తదాన శిబిరాలు నిర్వహించబడతాయి. ఈ ప్రచార లక్ష్యం 1లక్ష (100,000) యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరుగుతుంది అని తెలిపారు.ఈ




సందర్భంగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పలువురు రక్త దానాన్ని చేసారు.ఈ కార్యక్రమం %శ్రీ%లో దరిపల్లి ప్రవీణ్ కుమార్,చంద్ర శేఖర్,బాలేశ్వర్,రమేశ్వర్, కళాశాల సిబ్బంది మొదలగు పాల్గొన్నారు.

# 14వ ఎడిషన్ మరథాన్ రన్ లో 21 కిలోమీటర్ల లక్ష్యాన్ని ఒక గంట 57 నిమిషాలలో విజయంసాధించాడు

**- తొర్రూరు పోలీస్ స్టేషన్ హెూంగార్డ్ ఇస్లావత్ రమేష్**

తొర్రూరు ఆగస్టు 23(నిజం చెప్పుతాం)ఈ నెల 23,24న హైదరాబాద్లో జరిగిన ఎన్ఎండీసీ హైదరాబాద్ 14వ ఎడిషన్ మారథాన్ రన్ లో తొర్రూరు పోలీస్ స్టేషన్లో హెూంగార్డు గా విధులు నిర్వహిస్తున్న ఇస్లావత్ రమేష్ రికార్డు సృష్టించి పతాకాన్ని సాధించాడు. ఈ సందర్భంగా రమేష్ మీడియాతో మాట్లాడుతూ 21 కిలోమీటర్ల లక్ష్యాన్ని ఒక్క గంట 57 నిమిషాల్లో రీచ్ అయ్యి మెడల్ అందుకున్నట్లు తెలిపారు. జీవితంలో ఫిట్నెస్, ప్రజల్లో ఆరోగ్యం పట్ల అవగాహన పెంచడానికి ఈ మారథాన్ రన్ నిర్వహిస్తుంటారని గుర్తు చేశారు. యువత విద్య, నైపుణ్యాలపై దృష్టి సారించాలన్నారు. శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉ



ండటం చాలా ముఖ్యమని అందుకోసం వ్యాయామం, మంచి ఆహారం తగిన విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.

# శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ తల్లిని దర్శించుకున్న మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ .

జడ్చర్ల ఆగస్టు 24, (నిజం చెపుతాం) మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్ , మున్సిపల్ పరిధి కావేరమ్మ పేటలి లో ఉన్న శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ తల్లి, భోనాల పండుగ ఉత్సవాల సందర్భంగా, అమ్మవారి దేవాలయానికి ముఖ్య అతిథులుగా పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు, ఈ కార్యక్రమంలో చైతన్య రెడ్డి గారు,దేవాలయ అభివృధి కమిటీ అధ్యక్షులు గోనెల నరేందర్ , కమిటీ సభ్యులు, విజయ్, గుండు శ్రీశైలం, జంగయ్య, శేకర్, రవికిరణ్, తదితర భక్తులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

గూడూరు ప్రతినిధి ఆగస్టు 24 నిజం చెబుతాం గూడూరు మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త షేక్ మహమ్మద్ అలీ భార్య మున్నిసా బేగం అనారోగ్యంతో బాధపడుతుండగా ఇదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆమె చికిత్స నిమిత్తం ఆర్థిక సాయం రూ.10వేలు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుడిగ సతీష్ గౌడ్ మాట్లాడుతూ... ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా ముందుంటుందని అన్నారు. కులాలు మతాలు రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూనం యాకయ్య, భూపతి శ్రీనివాస్, బత్తుల రామన్న, పబ్బోజు యాకా చారి, జున్నూరి వెంకన్న, బొల్లి సారయ్య, ధోనికల రమేష్, గడ్డం హరికృష్ణ, గోపగని



రవి, ముల్కపురి సురేష్, ధారావత్ కీర్య, గుర్రం ప్రభాకర్, పూణెం పెద్ద వీరస్వామి, ధోనికల రామచంద్రు, మెరుగు కర్ణాకర్, పూనం సూరయ్య మరియు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు....

# ఉచితంగా మట్టి వినాయకులు పంపిణీ ప్రశంసనీయం - ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్

**- మిరియాల ప్రీతం ఆధ్వర్యంలో విగ్రహాల పంపిణీ**

శేరిలింగంపల్లి, ఆగస్టు 24 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - వినాయక చవితి పర్వదినాన్నీ పురస్కరించుకుని మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ మిరియాల ప్రీతం ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేయడం ప్రశంసనీయమని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జగదీశ్వర్ గౌడ్ అన్నారు మిరియాల ప్రీతం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సుమారు 3 వేల మట్టి వినాయకులు ఉచితంగా పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం రోజు రంగారెడ్డి డిసిసి వైస్ ప్రెసిడెంట్ విజయ భాస్కర్, గిరి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ మిరియాల ప్రీతం తమ ట్రస్ట్ ద్వారా ప్రతి సంవత్సరం మట్టి వినాయకులు పంపిణీ కార్యక్రమం చాలా అద్భుతంగా నిర్వహిస్తారనీ తెలిపారు. మట్టి వినాయకులను పూజించడం ద్వారా పర్యావరణానికి ఎంతో మేలు చేసిన వాళ్ళమవుతామని భవిష్యత్



తరాలు ఆరోగ్యంగా ఉండడానికి కాలుష్య రహిత సమాజాన్ని ఏర్పాటు చేసే బాధ్యత మనందరికీ ఉందని పేర్కొన్నారు. పిఓపి వినాయక విగ్రహాలు వాడటం వల్ల నీటి కాలుష్యం బాగా వ్యాప్తి చెందుతుందని మట్టి విగ్రహాలని అందరూ పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయి, టిల్లు, మనీ, వెంకటేష్ మరియు మిర్యాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేసిన సామాజికవేత్త జెల్లా పరమేష్ గౌడ్

రాజపేట,ఆగష్టు 24(నిజంచెపుతాం) మండలంలోని బేగంపేట గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మొగులగాని ఈశ్వరమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను సామాజికవేత్త జెల్లా పరమేష్ గౌడ్ పరామర్శించి,జెల్లా ఫౌండేషన్ తరపున వారి కుటుంబ సభ్యులకు రూ.5 వేల ఆర్థిక సాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో గడ్డమీది ఉప్పలయ్య ,జెల్లా వెంకటయ్య ,శ్రీను,మచ్చేందర్,బిక్షపతి, రంగ బాల్ నర్స్ తదితరులు పాల్గొన్నారు.



# టేకులపల్లి మండల పీడీఎస్‌యు నూతన కార్యవర్గం ఎన్నిక

భద్రాచలం ఆగస్టు 24(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పి డి ఎస్ యు ఆధ్వర్యంలో మహాసభజరిగిన అనంతరం పీ డి ఎస్ యు నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. శనివారం టేకులపల్లి మండలం కేంద్రంలో గల జూనియర్ కళాశాలలో జరిగిన టేకులపల్లి మండలం పిడిఎస్యు 23వఈ మహాసభలో మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని, మండలంలోని, విద్యా సంస్థలలో ఉన్న సమస్యలపై నూతన కార్యాచరణ తో పలు తీర్మానాలను ఈ మహాసభ ఆమోదించిందని జిల్లా కార్యదర్శి జె గణేష్ తెలిపారు. మండల నూతన కమిటీ అధ్యక్షురాలు: జి.రాజేశ్వరి ఉపాధ్యక్షురాలు: బి ఉష ప్రధాన కార్యదర్శి: ఎ.లోకేష్ సహయ కార్యదర్శి: ఉపేందర్ కోశాధికారి: బి.దీపిక సభ్యులు: ఎన్. సాయికిరణ్.వి.తీలక్.దిలీప్.




అజయ్ మొత్తం 9 మందితో నూతన కార్యవర్గం ఎన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి జె గణేష్ తెలిపారు.

# నూతన దీపాన్విక ట్యూషన్ సెంటర్ ప్రారంభోత్సవం

చింతపల్లి ఆగస్టు 24 నిజం చెపుతాం. చింతపల్లి మండల పరిధిలోని కుర్మేడ్ గ్రామంలో ఆదివారం దీపాన్విక టూషన్ సెంటర్ ప్రారంభోత్సవం.ట్యూషన్ ఉపాధ్యాయురాలు కుర్మేటి ప్రేమలత ట్యూషన్ సెంటర్ ని ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు ఎంతో విద్యను అందించి ఉన్నత స్థాయికి చేర్చాలని,తను కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుర్మేటి బజార్, నాగిళ్ళ యాదయ్య,ఏకుల జంగయ్య,కుర్మేటి రామకృష్ణ,బాబు,కుర్మేటి సుధాకర్,కున్న యాదయ్య, కుర్మేటి సైదులు,విద్యార్థులు మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఆదివాసీ మహిళపై అత్యాచారం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**- అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా)**

భద్రాచలం ఆగస్టు 24(నిజం చెపుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:చర్ల వద్ద ఆదివాసి గుత్తి కోయ మహిళ పై మత్తుమందు ఇచ్చి అత్యాచారం చేసిన దుండగులపై కఠినమైన చర్యలు చేపట్టాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి సీతాలక్ష్మి, మందలపు జ్యోతి లు డిమాండ్ చేశారు.అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా)భద్రాచలం పట్టణ కమిటీ సమావేశం నాదెళ్ల లీలావతి అధ్యక్షతన జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ పొట్టకూటి కోసం పనులు వెతుక్కుంటూ చత్తీస్గఢ్ నుంచి చర్ల ప్రాంతానికి వచ్చిన ఆదివాసీ గుత్తి కోయ మహిళ అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొందరు ఆటో డ్రైవర్లు సామూహిక అత్యాచారం చేసినట్లుగా వస్తున్న వార్తలపై పోలీసు అధికారులు వేగవంతంగా విచారణ చేసి అందుకు సంబంధించిన నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని వారు ప్రభుత్వాన్ని అధికారులను విజ్ఞప్తి చేశారు. సమాజంలో మహిళల పై కామాంధుల దాడులు



రోజురోజుకు పెరుగుతున్నాయని ఈ దాడులు అరికట్టేందుకు నిర్దిష్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.. లైంగిక వేధింపులకు గురైన ఆదివాసి గుత్తి కోయ మహిళ సంరక్షణ బాధ్యత పూర్తిగా ప్రభుత్వం తీసుకోవాలని, ఆమెను వారి కుటుంబ సభ్యులకు చేరే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.ఈ సమావేశంలో ఐద్వా పట్టణ కమిటీ సభ్యులు ఉస్తెల జ్యోతి, సుబ్బలక్ష్మి, జి నాగలక్ష్మి,కనక శ్రీ, డి.నాగలక్ష్మి, కే. రాదా,జి గణపతమ్మ,సరోజినీ హాలేమా పాల్గొన్నారు.

# కామన్ పల్లి గ్రామంలో ఘనంగా పొలాల అమావాస్య వేడుకలు!!

జన్నారం, ఆగస్టు 24,(నిజం చెపుతాం న్యూస్) జన్నారం మండలంలోని కామన్ పల్లి గ్రామంలో నేతకాని కులస్తులు పొలాల అమావాస్య వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. నేతకాని కులస్తులు అత్యంత వైభవంగా జరుపుకునే పండుగ పొలాల అమావాస్య. ఆనాటి సంస్కృతి సాంప్రదాయాలను అనుసరిస్తూ పాటించే పండుగ పొలాల అమావాస్య.వారి తాత ముత్తాతల కాలం నుండి ఈ పండుగను ఘనంగా జరుపుకుంటారు.పొలాల అమావాస్య రోజున బసవన్నలను అలంకరించి పూజిస్తారు. వివిధ రకాల పిండి



వంటలు చేసి రకరకాల కూరగాయలతో కూరలు వండి బసవన్నలకు నైవేద్యం పెడతారు. అనంతరం తమ యొక్క చనిపోయిన పూర్వీకులకు నైవేద్యం పెట్టి తమను తమకుటుంబంలోని అందరిని చల్లగా చూడాలని వేడుకుంటారు.తద్వారా ఉదయం పూట కర్రలతో తడకలను కొడుతూ వాళ్ళ సంప్రదాయం ప్రకారం దోమలను తరిమివేస్తారు.మరుసటి రోజు బడగా.ఆరోజున సాయంత్రం చిన్నా పెద్దలు అందరూ కలిసి వాగు కి వెళ్లి తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలు ఎడ్లను అంపడం,ఆట పాటలతో నృత్యాలు చేస్తారు.ఇట్టి కార్యక్రమంలో నేతకాని సంఘం కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీ స్థాయిలో యువకులు చేరిక





తలమడుగు ఆగస్టు 24( నిజం చెపుతాం ప్రతినిధి ) : గ్రామల అభివృద్ధి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఆడే గజేందర్ తెలిపారు ఆదివారం దేవాపూర్ గ్రామం లో స్వచ్ఛందంగా భారీ ఎత్తున యువత నాయకులు బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఆడే గజేందర్ మాజీ ఎంపీ సోయం బాపురావు ఆదిలాబాద్ జిల్లా డిసిసిబి చైర్మన్ అడ్డి భోజ రెడ్డి మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, కుల పెద్దలు నాయకులు మరియు యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు చేరికల తో దేవాపూర్ గ్రామం లో పండగా వాతావరణంఏర్పడింది అందరికికాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించరు నాయకులు ఈ సందర్భంగా ఆడే గాజేందర్ మాట్లాడుతూ త్వరలోనే దేవాపూర్ గ్రామానికి బస్ స్టాండ్ నిర్మాణానికి లైబ్రరీ నిర్మాణానికి కృషి చేస్తా గ్రామల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అని గత ప్రభుత్వాలు మాటలకే పరిమితమైందని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుండి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రజల మధ్యలో ఉ ంటూ వివిధ పథకాలు అమలు చేస్తూ నిరుపేదలకు అండగా నిలుస్తున్న అని తెలిపారు తీరు చూసి మరియు బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి చూసి వారి నాయకత్వంలో దేవాపూర్ గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేసుకుందామని తెలిపారు ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీ సోయం బాపురావు ఆదిలాబాద్ జిల్లా డిసిసిబి చైర్మన్ అడ్డి భోజ రెడ్డి మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి బొల్లారం బాబన్నా ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ విభాగం అధ్యక్షులు సేద్మకి ఆనంద్ రావు మాజీ ఎంపీటీసీ వెంకన్న యాదవ్ మాజీ సర్పంచ్ తిరుపతయ్య భూమయ్య ప్రతాప్ రూపేష్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# శేరిలింగంపల్లి నియోజకవర్గం సభను విజయవంతం చేసిన నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు

**-రవీందర్ యాదవ్**



శేరిలింగంపల్లి, ఆగస్టు 24 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - ఇదే స్ఫూర్తితో రానున్న ఎన్నికల్లో పని చేద్దాం.కేటీఆర్ సూచనలు అందరం ఆచరిద్దాం. ప్రతి ఒక్కరు పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు కృషి చేయాలి. కాంగ్రెస్ వైఫల్యాలు ప్రజల్లోకి తీసుకువెళదాం. సీనియర్ నేత రవీందర్ యాదవ్ వెల్లడి. శేరిలింగంపల్లిలో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం సమావేశంను విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలకు పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు. సభలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన సూచనలు ప్రతి ఒక్కరు పాటించాలి అన్నారు. ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది అన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న ఎన్నికల్లో పని చేయాలి అన్నారు. కెసిఆర్ చేసిన అభివృద్ధి తప్పితే కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమి లేదు అన్నారు. శేరిలింగంపల్లిలో మొదటి నుంచి పార్టీ కోసం పని చేసే వారికి రానున్న రోజుల్లో మంచి అవకాశాలు ఉంటాయి అన్నారు. కార్యకర్తలు పార్టీకి బలం అని కేటీఆర్ చెప్పారని, అదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరు పని చేయాలి అన్నారు. సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలోని అన్నీ డివిజన్ ల నుంచి పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు అని హర్షము వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లిలో బీ ఆర్ ఎస్ పార్టీ బలంగా ఉంది అన్నారు. రానున్న ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుంది అని రవీందర్ యాదవ్ తెలిపారు.

# శ్రావణ గాయత్రీ మహా యజ్ఞంలో ప్రత్యేక పూజ లో పాల్గొన్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 24 (నిజం చెపుతాం) చిల్కానగర్ డివిజన్లోని ఈస్ట్ కళ్యాణపురిలో ఉప్పల్ ఆర్య సమాజ్ తపస్య ఫౌండేషన్ ఆచార్యవేద సింధు వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రావణ గాయత్రి మహా యజ్ఞంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ అనంతరం శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన శ్రీకృష్ణుడి చరిత్ర పై క్విజ్, ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటేషన్ కి విజేతలుగా గెలుపొందిన వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ శ్రావణ గాయత్రీ మహా యజ్ఞంలో పాల్గొన్న భక్తులందరికీ ఆ గాయత్రి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని తపస్య ఫౌండేషన్ ఆచార్యవేద సింధు ఏర్పాటు చేయడం నిజంగా కూడా చాలా గొప్ప విషయమని కొనియాడారు కార్యక్రమంలో తపస్య ఫౌండేషన్ అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, కార్యదర్శి బొల్లా విజయ్ కుమార్ కోశాధికారులు పత్తిపాక లక్ష్మణ్, గంగాధర్ మహాజన్, మహేందర్ జైస్వాల్ ,పండిత్ విజయ్ కుమార్ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ప్రముఖ కంపెనీలకు దీటుగా పోటీ ఇస్తున్న బాండ్ టైట్




కోదాడ, ఆగస్టు 24 ( నిజం చెపుతాం) ప్రస్తుత మార్కెట్లో అనేక కంపెనీలు వస్తున్నప్పటికీ బాండ్ టైట్ నమ్మకానికి, నాణ్యతకు, ప్రముఖ కంపెనీలకు దీటుగా మార్కెట్లో నిలిచిన కంపెనీ బ్రాండ్ టైట్ అని సౌత్ ఇండియా సేల్స్ హెడ్ రాహుల్ మాంగ్ అన్నారు ఆదివారం పట్టణంలోని స్థానిక వేమూరి సుధాకర్ ఫంక్షన్ హాల్ లో కార్పెంటర్ కార్మికులకు కంపెనీపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాహుల్ మాంగ్ పాల్గొని మాట్లాడా తమ కంపెనీ 1998వ సంవత్సరం స్థాపించబడి నేటికీ 25 సంవత్సరాలు పూర్తిచేసుకుని ఇప్పటికీ వినియోగదారులకు సేవలందిస్తుందని తెలిపారు తమ కంపెనీ ఐదు రకాల ఉత్పత్తులు పైపుల్, వాటర్ ట్యాంక్స్, ఫెవికాల్, స్ప్రే, హుడ్, కలర్స్, బాండ్ టైట్ ఉత్పత్తులు లభ్యమవుతాయని ఈ ఐదు ఉత్పత్తులు కూడా పట్టత్వానికి నమ్మకానికి మారుపేరని, తెలిపారు తమ కంపెనీ ఉత్ కార్పొరేట్ కార్మికులు వినియోగించి యజమానుల వద్ద పేరు తెచ్చుకోవాలని తెలిపారు అనంతరం కార్పొరేట్ కార్మికులకు డెమో ప్రదర్శన ద్వారా పోటీలు నిర్వహించి పోటీలలో గెలుపొందే పొందిన కార్మికులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమములో సౌత్ సేల్స్ హెడ్ ఆఫీసర్ రాహుల్ మాంగ్, ఎన్ డి ఎం సౌత్ అవినాష్ కుష కర్, ఆర్ఎస్ఎం తెలంగాణ రంజిత్ కుమార్ సింగ్, ఏ ఎస్ ఎం తెలంగాణ నసీ కేతన్ సేల్స్ ఆఫీసర్స్ నవీన్ గోనే విష్ణువర్ధన్ సందీప్ హర్షవర్ధన్ రెడ్డి వినయ్ కోదాడ సాయి కృష్ణ డీలర్ కొత్తూరు కిషోర్ కార్పొరేటర్ తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం

**- పరమేశ్వర్ రెడ్డి పిలుపుతో ఉప్పల్ నుండి భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 24 (నిజం చెపుతాం) మేడ్చల్ - మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవం జిల్లా అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డిగారి ఆధ్వర్యం లో ఘనంగా జరిగింది ఆదివారం జరిగిన కార్యాలయ ప్రారంభోత్సవానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా తరలి మేడ్చల్ కు వెళ్లారు. కార్యాలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధులు ఏఐసిసి తెలంగాణ రాష్ట్ర ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి మాజీ ఏమ్మెల్యే లు మలిపెద్ది సుధీర్ రెడ్డి కూన శ్రీశైలం గౌడ్ మేడ్చల్, కూకట్పల్లి, కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ లు వజ్రేష్ యాదవ్ బండి రమేష్ కోలన్ హనుమంత్ రెడ్డి, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి బూపతి రెడ్డి పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక కేంద్రం గా కాజ్జర్ల గ్రామం



తలమడుగు ఆగస్టు 24 ( నిజం చెపుతాం న్యూస్): మండలం లో నీ కాజ్జర్ల గ్రామం ఆధ్యాత్మిక కేంద్రం గా వెలుస్తుంది అని కాంగ్రెస్ పార్టీబోథ్ నియోజకవర్గ ఇన్చార్జి ఆడే గజేందర్ అన్నారు ఆదివారం కజ్జర్ల గ్రామంలో గత నెల రోజుల నుండి శ్రావణమాసంలో నిర్వహిస్తున్న అఖండ జ్యోతి కార్యక్రమంలో పాల్గొని శబరిమాత ఆశ్రమంలోని జ్యోతిని దర్శించి పూజలు చేసి భజన కార్యక్రమంలో పాల్గొన్నారు శబరిమాత ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం తరఫున సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చిన మాజీ పార్లమెంట్ సభ్యులు సోయం బాపురావు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు గోక గణేష్ రెడ్డి బొల్లారం బాపన్న ఎంపీటీసీలు కమలాకర్ వెంకన్న యాదవ్ గాజుల సాంబాశివ్ బోథ్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి డివిఎంసి మెంబర్ శశికాంత్ వివిధ గ్రామాల భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు

# నన్ సివిల్ కాంట్రాక్టు కార్మికులకు దేశ వ్యాపిత సమ్మె కాలనీకి పైన్ విధానం రద్దు చెయ్యాలి

**- వై. రాంగోపాల్ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్**

**- ఏఐటీయూసీ మణుగూరు ఏరియా సెక్రటరీ డిమాండ్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ ఆగస్టు 24 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఏరియాలో నాన్ సివిల్ (లోకల్ టెండర్స్) ద్వారా పనులు చేస్తున్న కార్మికులకు పైన్ విధానం రద్దు చెయ్యాలని కాంట్రాక్టు కార్మికులు గత నెల 9వ తేదిన దేశవ్యాపిత సమ్మెలో పాల్గొన్నారని అట్టి కాలానికి పెనాల్టీ వేయడం జరిగిందని అట్టి పెనాల్టీ (పైన్) తిరిగి చెల్లించాలని రద్దు విధానం ఉపసంహారించుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ మణుగూరు బ్రాంచి సెక్రటరీ వై రాంగోపాల్ డిమాండ్ చేశారు. డీజీఎం పర్సనల్ సలగల రమేష్ కి సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. యూజర్ డిపార్ట్మెంటూ నుండి ప్రతినెల మాస్టర్లు సరైన సమయానికి రాక పోవడంతో కాంట్రాక్టు కార్మికులకు జీతాలు సమయానికి అందక అనేక ఆర్థిక ఇబ్బదులు పడుతున్నారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని సమయానికి వేతనం వచ్చే విదంగా చర్యలు తీసుకోవాలని సింగరేణి యాజమాన్యన్ని కోరారు. వేతనాలు సమయానికి ఇవ్వని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరిస్ వర్కర్స్ యూనియన్ ఆఫీస్ బేరర్స్ ఆదేర్ల సురేందర్ శనగరపు కుమారస్వామి మణుగూరు ఏరియా కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నాయకులు నాయకులు అవినాష్ ప్రవీణ్ రవి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు





సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి ఆగస్టు 24(నిజం చెపుతాం) నారాయణఖేడ్ నియోజకవర్గం నిజాంపేట్ మండల కేంద్రానికి చెందిన 30 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీనీ విడి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పాలనకు మెచ్చి నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి చేస్తున్నా అభివృద్ధి పనులకు నిరంతరం ప్రజల కోసం అహర్నిశలు కష్టపడుతు వారు నియోజకవర్గనికి చేస్తున్న సేవలకు ఆకర్షితులై పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు ఉచిత సన్న బియ్యం మహిళలకు ఉచిత ప్రయాణం,విద్య వైద్యం వ్యవసాయం పట్ల కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై ఆదివారం రోజు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారి ఆధ్వర్యంలో సుమారు 100 మంది బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు యం.రమేష్ మాజీ వార్డు సభ్యులు,సంజీవులు మాల సంఘం అధ్యక్షుడు,బాలయ్య ఉపాధ్యక్షుడు,బి.శ్రీనివాస్, యం.శ్రీనివాస్,బి.రాములు,బి. మల్లయ్య బి.కిష్టయ్య,పి,గోపాల్, ఎం. యేసయ్య,దవిడ్,దుర్గయ్య,సాయి, దేవదాస్,గోపాల్, డానియల్, రాజు, రమేష్, సిహెచ్. నగేష్,సుశీల,పదమ్మ, పోచమ్మ,జయమ్మ,మల్లమ్మ, లచ్చమ్మా,సంజీవులు, కిష్టయ్య,అనిల్,యేసు,దుర్గయ్య,విజయ్ రావు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో వారితోపాటు లింగ రెడ్డి మాజీ ఎంపీటీసీ, రాధా కిషన్ సెట్,శంకర్, నిజాంపేట్ గ్రామ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ రోగుల కష్టాలకు చెక్.. జిల్లా కేంద్రాల్లోనే కీమోథెరపీ

క్యాన్సర్ చికిత్స కోసం సుదూర ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు ప్రయాణించి తీవ్ర ఇబ్బందులు పడుతున్న రోగులకు తెలంగాణ ప్రభుత్వం ఊరట కల్పించనుంది. ఇకపై కీమోథెరపీ కోసం రోగులు రాజధానికి రావాల్సిన అవసరం లేకుండా, వారి సొంత జిల్లాల్లోనే చికిత్స అందించేందుకు కీలక ఏర్పాట్లు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 34 బోధనాస్పత్రుల్లో 'డే కేర్ క్యాన్సర్ సెంటర్ల' (డీసీసీసీ)ను ఏర్పాటు చేయాలని ఉన్నతస్థాయి సమావేశంలో నిర్ణయించారు.ప్రముఖ క్యాన్సర్ నిపుణుడు, ప్రభుత్వ వైద్య సలహాదారు డాక్టర్ నోరి దత్తాత్రేయుడు ఇటీవల చేసిన సూచనల మేరకు వైద్యారోగ్య శాఖ ఈ ప్రణాళికను సిద్ధం చేసింది. ఈ కొత్త విధానం ప్రకారం క్యాన్సర్ లక్షణాలు ఉ న్నవారికి జిల్లా కేంద్రాల్లోనే ప్రాథమిక పరీక్షలు నిర్వహిస్తారు. వ్యాధి నిర్ధారణ అయితే, హైదరాబాద్‌లోని ఎంఎన్‌జే ఆస్పత్రికి రిఫర్ చేస్తారు.

# ఆదివాసి యువతిపై సామూహికఅత్యాచారం...?

**- మత్తుమందు ఇచ్చిదారుణానికి వడిగట్టినవైనం....?**
**- టాటా మ్యాజిక్ నిర్వాహకుల అఘాయిత్యం....?**
**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాలికా సంరక్షణ కేంద్రంలో యువతి...?=**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ ఆగస్టు 24 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అమాయకత్వం మినహా సమాజపు పోకడ పూర్తిగా తెలియని ఓ ఆదివాసి యువతి సామూహిక అత్యాచారానికి గురైనట్లుగా తెలుస్తోంది.. విశ్వసనీయ సమాచారం మేరకు వివరాలు. చతిస్ ఘడ్ రాష్ట్రానికి చెందిన ఓ 17 ఏళ్ల గొత్తి కోయ యువతి ఆ ప్రాంతం నుంచి శుక్రవారం ఉదయం కాలి నడకన చర్ల మండల కేంద్రానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఆ యువతి చర్ల చేరుకునే సమయానికి చీకటి పడటంతో అక్కడే ఒక టాటా మ్యాజిక్ ఉన్న ప్రాంతానికి వెళ్లి దుమ్ముగూడెం మండలం గొల్లగూడెం వెళ్లాలని తెలిపినట్లు సమాచారం.అప్పటికే ఆటోలో ఉన్న కొందరు యువకులుదుమ్ముగూడెం మండలంలో గొల్లగూడెం లేదని గుర్తించి ఓ పథకం ప్రకారం ఆ యువతిని దుమ్ముగూడెం మండలం వైపు తీసుకొచ్చినట్లుగా సమాచారం. పెద్ద బండి రేవు ప్రాంతంలో గొల్లగూడెం ఉన్నట్లుగా మాయ మాటలు చెప్పి, ఆటో ఎక్కించుకున్నట్లు తెలుస్తోంది. వారిని నమ్మిన ఆ యువతి ఆటో ఎక్కిన తర్వాత కొద్ది దూరం ప్రయాణించిన క్రమంలో ఆటో ఒకచోట నిలిపి వారితోపాటు తాగే కూల్ డ్రింక్ ఆ యువతికి ఇచ్చినట్లు సమాచారం. నమ్మించే విధంగా మాటలు చెప్పడంతో ఆ యువతి ఆ కూల్ డ్రింక్ తాగినట్లు తెలుస్తుండగా,తెల్లవారేసరికి ఆ యువతి పాల్వంచ మండలం జగన్నాథపురం గ్రామం లో పెద్దమ్మ ఆలయం వద్ద ఒక చోట పడి ఉంది. మెలకువ వచ్చే సమయానికి ఆ యువతి ఉన్న ప్రదేశంఆమెకు తెలియకపోవడంతో కంగారు పడింది. ఒంటిపై తీవ్రమైన గాయాలు, పంటిగాట్లు గుర్తించిన యువతి అఘాయిత్యం జరిగినట్లు గుర్తించి కన్నీరు మున్నిరయింది. ఆ ప్రాంతంలో ఉన్న స్థానికులు యువతి పరిస్థితి గుర్తించి కొత్తగూడెంలోని బాలికా సంరక్షణ కేంద్రానికి తరలిం చినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ విషయమై విచారణ జరుగుతుండగా, యువతి అసలు ఎక్కడకు బయలుదేరింది



అన్న విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. యువతి చెబుతున్నట్లుగా గొల్లగూడెం వాజేడు మండలంలో ఉండగా, దారి తెలియని యువతి ఆటో వాళ్ళను నమ్మి మోసపోయినట్లు తెలుస్తోంది. యువతి ఆటో వాళ్లకు దుమ్ముగూడెం మండలం గొల్లగూడెం అని చెప్పిన మాట ప్రకారం చూస్తే యువతి నివాసముండే గ్రామస్తులు కానీ, రక్తసంబంధీకులు కానీ దుమ్ముగూడెం మండలంలో వ్యవసాయ కూలి పనులకు వచ్చిన క్రమంలో వారి వద్దకు వెళ్లేందుకు యువతి ఈ ప్రాంతానికి బయలుదేరినట్లు తెలుస్తోంది. ఈ విషయంపై కూడా స్పష్టత రావాల్సి ఉండగా, గంజాయి మత్తులో ఉన్న యువత సామూహికంగా ఈ దారుణానికి ఒడిగట్టి యువతిని పాల్వంచలో వదిలేసినట్లు తెలుస్తోంది.చర్ల ప్రధాన సెంటర్లో శుక్రవారం రాత్రి ఆటోల కదలికలు, అనుమానిత వ్యక్తుల ఆనవాళ్లు. యువతిని ఆటో వాళ్ళు వదిలేసిన పాల్వంచ పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద సిసి ఫుటేజ్ ల ద్వారా సేకరించాల్సి ఉంది.యువతి కి ఇచ్చిన మత్తు మదు మెడికల్ షాపులలో కొనుగోలు చేసిందా? లేక ఇతర మత్తు పదార్థాలు వాడారా? అన్న విషయంపై కూడా లోతుగా విచారణ జరగాల్సి ఉంది. యువతి కు జరిగిన అఘాయిత్యం పై కేసు నమోదు చేసేందుకు ఆ యువతి తల్లిదండ్రులు వచ్చేవరకు బాలిక సంరక్షణ కేంద్రం నిర్వాహకులు వేచి చూస్తున్నట్లు సమాచారం

# శేరిలింగంపల్లి లో బి ఆర్ ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం.

**- గ్రేటర్ ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలి - కేటీఆర్**

శేరిలింగంపల్లి, ఆగస్టు 24 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – త్వరలో గ్రేటర్ హైదరాబాద్ లో జరుగనున్న కార్పొరేటర్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలనీ మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఆదివారం రోజు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీపై తీవ్ర విమర్శలు చేశారు. బి ఆర్ ఎస్ పార్టీ నుండి గెలిచిన ఎమ్మెల్యే స్వార్థం తో పార్టీ మారిన వ్యక్తికి తగిన గుణపాఠం చెప్పాలని నాయకులకు సూచించారు. శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ పార్టీ గెలిపిస్తే పార్టీని వదిలి వెళ్లిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని ఆయన విమర్శించారు. అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లో చేరానని గాంధీ చెబుతున్నారని, అయితే శేరిలింగంపల్లిలో ఇప్పటివరకు ఒక్క అభివృద్ధి పని అయినా జరిగిందా అని ప్రశ్నించారు. సొంత ఆస్తులు కాపాడుకోవడానికే గాంధీ పార్టీ మారారని, ప్రజలకు నీతులు చెబుతున్నారని ఆరోపించారు. త్వరలో స్పీకర్ పార్టీ మారిన ఎమ్మెల్యే లను అనర్హులుగా ప్రకటిస్తే అప్పుడు వచ్చే ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ ను గెలిపించాలని కోరారుబీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి: బీఆర్ఎస్ హయాంలో శేరిలింగంపల్లి అభివృద్ధికి నమూనాగా మారిందని కేటీఆర్ అన్నారు. రూ. 9,500 కోట్లతో కేబుల్ బ్రిడ్జి, అండర్ పాస్‌లు, డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. 58, 59 జీవోల ద్వారా గ్రేటర్ హైదరాబాద్‌లోని పేద ప్రజలకు అండగా నిలిచామని, కుల మతాలకు అతీతంగా ప్రతి పేద కుటుంబాన్ని ఆదుకున్నామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల తర్వాత కూడా అప్పుల గురించి అబద్ధాలు ఆరోపిస్తోందని కేటీఆర్ విమర్శించారు. కరోనా సమయంలో కూడా రాష్ట్రంలో అభివృద్ధి ఆగలేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులంటూ తప్పుడు ప్రచారం చేస్తోందని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని మండిపడ్డారు. హైడ్రా పేరుతో పేదవాడి గుడిసెలను కూల్చివేస్తున్నారని, కానీ అదే హైడ్రాకు దుర్గం చెరువులో ముఖ్యమంత్రి సోదరుడి ఇల్లు కూల్చే దమ్ముందా అని ప్రశ్నించారు. రాజకీయ విశ్లేషణ: 2023 గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో ప్రజలు





బీఆర్ఎస్‌కు భారీ మెజారిటీ ఇచ్చారని, కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా రాలేదని కేటీఆర్ గుర్తు చేశారు. ప్రజలు బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌పై నమ్మకంతో ఎమ్మెల్యేలను గెలిపించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చిందని, ఆర్.ఆర్. ట్యాక్స్ వసూలు చేస్తున్నారని ప్రధాని మోడీ ఆరోపించారని అన్నారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్ళిన ఎమ్మెల్యేలకు ఉప ఎన్నికలు వస్తే ఓటమి తప్పదని కేటీఆర్ స్పష్టం చేశారు. భవిష్యత్తు కార్యాచరణ: వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని, కార్పొరేటర్లను గెలిపించాలని కేటీఆర్ పార్టీ కార్యకర్తలను కోరారు. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ మాజీ యువజన అధ్యక్షుడు రవి యాదవ్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీ కి పూర్వ వైభవం తీసుకువస్తామని అన్నారు. అందరి సమన్వయం తో పార్టీ బలోపేతానికి క్రుషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, కూకట్ పల్లి ఎమ్మెల్యే ఎం. కృష్ణ రావు, భారతీ నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు అదర్స్ రెడ్డి, రోజు రంగారావు, గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, మారబోయిన రవి యాదవ్,సత్యనారాయణ, రోజా కలిదిండి, రవీందర్ యాదవ్, దారుగుపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు

# కేటీఆర్ రాకతో శేరిలింగంపల్లి బి ఆర్ ఎస్ పూర్వ వైభవం

శేరిలింగంపల్లి, ఆగస్టు 24 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – జై తెలంగాణ జై జై తెలంగాణ ! జై కెసిఆర్ జై కేటీఆర్ ! ఈరోజు అనగా 24/08/2025 న జరిగిన శేరిలింగంపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమేవేశాన్ని ఇంత గొప్పగా విజయవంతం అయినందుకు సహకరించిన ప్రతి ఒక్క శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తకు ,ముఖ్య నాయకులకు ,బి ఆర్ ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు ,ఉద్యమకారులకు ,సోషల్ మీడియా సైనికులకు ,మీడియా సోదరులకు ,పేరు పేరునా న హృదయపూర్వక కృతజ్ఞతలు . శేరిలింగంపల్లి నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ బలాన్ని ,కార్యకర్తల ఐక్యతను నిరూపిస్తూ ఏకతాటి పై నడిచి సమావేశాన్ని ఇంత ఘనమైన విజయం సాధించడం కేవలం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే సొంతం . రానున్న రోజుల్లో కూడా అందరూ ఇలాగె మన ఐక్యతను నిరూపిస్తూ పార్టీ తలపెట్టే ప్రతి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని కోరుకుంటున్నాను .జై



తెలంగాణ జై జై తెలంగాణ. ధన్యవాదములు.మీ కొమిరిశెట్టి సాయిబాబా. శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు. మాజీ కార్పొరేటర్ 105 గచ్చిబౌలి డివిజన్.

# ప్రారంభానికి నోచుకోని పల్లె దవాఖాన

**- సీజనల్ వ్యాధులతో వృద్దులు , పిల్లలు,గ్రామ ప్రజలు బాధపడుతున్న పట్టించుకోని అధికారులు. - ఎనమల్ల నవీన్**

డిండి ఆగస్టు 24,(నిజంచెపుతాం):డిండి మండల పరిధిలోని తవక్లాపూర్ గ్రామంలో గత సంవత్సరము నిర్మాణము పూర్తయినటువంటి పల్లె దవాఖానను వెంటనేప్రారంభించాలి. ఈ కార్యక్రమానికి ఏ ఐ వై ఎఫ్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్ ముఖ్యతిధిగా పాల్గొని మాట్లాడుతూ డిండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సబ్ సెంటర్ గా ఉన్నటువంటి తవక్లాపూర్ గ్రామంలోని పల్లె దవాఖానసంవత్సరం కావస్తున్న ఓపెనింగ్ కి నోచుకోవడం లేదు. సీజనల్ వ్యాధులతో గ్రామస్తులు పట్టణాలకు వెళ్లలేక వృద్దులు చాలా ఇబ్బంది పడుతున్నారు. తక్షణమే పల్లె దావకానాన్ని అందుబాటులోకి తేవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము. లేనియెడల మండల వ్యాప్తంగా పోరాటాలకు పిలుపునిస్తామని వారన్నారు.ఈ కార్యక్రంలో ఏ ఐ వై ఎఫ్ మండల అధ్యక్షులు ఎలిమినేటి నరేష్, ఏ ఐ వై ఎఫ్ గ్రామశాఖ అధ్యక్ష కార్యదర్శులు నల్లబోతుల మహేష్,గోద మహేష్,కోశాధికారి ఎం డీ షమీద్,సహాయ కార్యదర్శి ఎం డీ ఆదిల్,నూనె మల్లేష్,యాతం సైదులు,గంట వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# తుర్కపల్లి మండల లంబాడి హక్కుల పోరాట సమితి నూతన కమిటీ ఎన్నిక

తుర్కపల్లి, ఆగస్టు 24(నిజం చెపుతాం) : యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో నూతన లంబాడి హక్కుల పోరాట సమితి మరియు యోజన విభాగం మరియు గిరిజన విద్యార్థి సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.తుర్కపల్లి మండల లంబాడి హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులుగా మలోత్ రమేష్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ కావూరి తిరుపతి, ఉపాధ్యక్షులు రమేష్ నాయక్,యువజన మండల అధ్యక్షుడు వంకుడోత్ సుధాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ధీరవత్ నవీన్ నాయక్, ఉపాధ్యక్షులు లవూరి సుమన్, గిరిజన విద్యార్థి సంఘం మండల అధ్యక్షులు బానోత్ సాయి,వర్కింగ్ ప్రెసిడెంట్ వంకుడోత్ మహేంద్ర , ప్రధాన కార్యదర్శి చిన్న నాయక్ లని ఎన్నుకోగా వారికి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు భూక్య సంతోష్ నాయక్ నియమక పత్రాలు అందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన అధ్యక్షుడు ధీరవత్ రవి



నాయక్, కార్యదర్శి మోహన్ నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మేఘవత్ శేఖర్ నాయక్,ధీరవత్ రమేష్, జి వి ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్, హరికుమార్ నాయక్,గోగులోత్ నరేష్ నాయక్,సర్పంచ్ శంకర్ నాయక్, సురేష్ నాయక్, తుర్కపల్లి బంజారా నాయకులు ప్రజాపతిలో తదితరులు పాల్గొన్నారు.న కమిటీ ఎన్నిక

# ఉదారతను చాటుకున్న మిత్రసేన యూత్ సభ్యులు

తంగళ్లపల్లి, ఆగస్టు 24, (నిజం చెపుతాం) తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన దాసరి పోచయ్య కుటుంబాన్ని మిత్ర సేన యూత్ సభ్యులు పరామర్శించడం జరిగింది. అలాగే 25 కిలోల బియ్యం, నిత్య అవసర సరకులు అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మిత్ర సేన యూత్ అధ్యక్షుడు రంజిత్ ఉపాధ్యక్షులడు బాబు, యూత్ సభ్యులు రాజు, అజయ్, అరవిందు, ఖాదర్, అభిలాష్, శివ పాల్గొన్నారు.



# ఏఐసీసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ చేపట్టిన జనహిత పాదయాత్రలో

ఇల్లంతకుంట ఆగస్టు 24(నిజం చెపుతాం) కరీంనగర్ జిల్లా చొప్పదండి గంగాధర లో జరిగే జనహిత పాదయాత్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇంచార్జ్ శ్రీమతి శ్రీ మీనాక్షి నటరాజన్ ని కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ మహేశ్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీ పోన్నం ప్రభాకర్ బెజ్జంకి క్రాసింగ్ వద్ద డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సారథ్యంలో శాలువా కప్పి స్వాగతం పలికిన మానకొండూర్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి , నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్,జెట్టి మల్లేశం,కాసుపాక రమేష్కాంగ్రెస్ పార్టీ నాయకులు



,అనుబంధ సంఘాల.నాయకులు,మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

# 51వ వారం విజయవంతంగా కొనసాగిన ఉచిత భోజన కార్యక్రమం

జడ్చర్ల ఆగస్టు 24, (నిజం చెపుతాం) ఆదివారం నవాబుపేట మండల కేంద్రానికి సంత కొరకు (అంగడి) చుట్టుముట్టు గ్రామాల నుండి మరియు తండాల నుండి దాదాపు 70 గ్రామాల నుండి వచ్చే ప్రజల కొరకు జెకె కుటుంబ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత భోజనం విజయవంతంగా ముగిసింది అని జెకె ట్రస్ట్ చైర్మన్ నరసింహ చారి తెలిపారు.



# ప్రభుత్వ లాంఛనాలతో దిగ్గజ సిపిఐ నేత సురవరం సుధాకర్ రెడ్డి అంతిమయాత్ర

మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, ఆగస్టు, 24 (నిజం న్యూస్) నేడు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి దిగ్గజనేత మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి అంతిమయాత్ర కార్యక్రమంలో మహబూబ్నగర్ పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా సూరవరం సుధాకర్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి అనంతరం సిపిఐ కార్యాలయం మత్తు భవన్ నుండి గాంధీ హాస్పిటల్ వరకు జరిగిన భారీ ర్యాలీలో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి మాట్లాడుతూ దేశం గొప్ప నేతలు కోల్పోయిందని ఉన్నారు సూరారం చేసిన అన్నారు నాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం రావడంలో కీలకపాత్ర పోషించాడని తెలిపారు ఈ సందర్భంగా సురవరం సుధాకర్ రెడ్డి నీ కొనియాడారు ఈ అంతిమయాత్ర కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి అజయ్ సారధి రెడ్డి,, కట్టెబోయిన శ్రీనివాస్ నేతలు తమ్మెర విశ్వేశ్వరరావు బి జయ సారధి రెడ్డి పెరుగు కుమార్ రేషపల్లి నవీన్ మామిండ్ల సాంబలక్ష్మి తండా సందీప్ ఎండి ఫాతిమా మేక వీరన్న బందు మహేందర్ ఎండి మహమూద్ బి రంజిత్ రెడ్డి బి సాధ్విత్ రెడ్డి ముడుసు రాణి బే తమల్ల శ్రీనివాస్ తండ సతీష్ వంగూరి నాగేంద్రబాబు రమేష్ పాల్గొన్నారు.



# స్థానిక సమస్యలపై బీజేపీ పోరుబాట...

తొర్రూరు ఆగస్టు 23(నిజం చెప్పుతాం) స్థానిక సమస్యలను లేవనెత్తుతూ బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఈనెల 25,26తేదీల్లో పాలకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా పోరుబాట కు శ్రీకారం చుట్టిన నేపథ్యంలో ఈ ఆందోళన –నిరసన కార్యక్రమాలు విజయవంతం చేయడం కోసం ఈరోజు తొర్రూరు పట్టణంలో స్థానిక పార్టీ కార్యాలయంలో సన్నాహక సమావేశం అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ సభాధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ ముఖ్య అతిథిగా హాజరై దిశా నిర్దేశం చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గ్రామాల్లో,పట్టణాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ప్రభుత్వానికి ఏకరువు పెడుతూ వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేపడుతూ ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలు పరిష్కారం కోసం బీజేపీ పోరాటం చేస్తున్నదని,దీనిలో భాగంగా ఈనెల 25 న నియోజకవర్గంలోని కొడకండ్ల , దేవరుప్పుల మండలాల్లో, ఈనెల 26న తొర్రూరు, పాలకుర్తి,పెదవంగర,రాయపర్తి మండలాల్లో నిరసన ప్రదర్శనలు చేసి సమస్యలు తహశీల్దార్ లకు వినతిపత్రం అందజేసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళడం జరుగుతుంది అని,ఆయా మండలాల్లో ఈనెల కార్యక్రమాలంకు మండలాల వారిగా, తొర్రూరు :లేగా రాం మోహన్ రెడ్డి,కొడకండ్ల :రంగు రాములు,రాయపర్తి : పల్లె కుమార్, పాలకుర్తి :భాగాల నవీన్ రెడ్డి, దేవరుప్పుల :దొంగరి మహేందర్,పెదవంగర :చింతా స్రుజన్ లను ఇంచార్జ్ లు గా పాల్గొంటారని తెలిపారు.బీజేపి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్,మండల పదాదికారులు నడిగడ్డ సందీప్,పప్పుశెట్టి సంతోష్,గట్ల భరత్,నూకల నవీన్,గంధం రాజు,నర్కుటి ఛలపతి రాజ్,సిహెచ్.విజయ్ కుమార్, శీలం శ్రీనాథ్,తాటి జగదీష్,కుమ్మరికుంట్ల శ్రీకాంత్, శివ గణేష్, తదితరులు పాల్గొన్నారు.ం